జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | బుధవారం 18 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




- ప్రధానంగా ప్రజలను కలుసుకోవడం ప్రజల సంతృప్తిని లెక్క వేసుకోవడం వారికి అనుకూలంగా మళ్లీ కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం.
- కూటమి పార్టీలుగా విజయం దక్కించుకున్న వాటిలో బీజేపీ కీలకమైంది.
- కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రంలో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ముఖ్యమైనది

# ఏడాది సంబురాల్లో కనిపించని కమలం



**విజయవాడ**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయింది. ఈ ఏడాది కాలంలో జరిగిన పాలనపై రాష్ట్ర ప్రభుత్వం సంబరాలకు సిద్ధమైంది. ప్రధానంగా ప్రజలను కలుసుకోవడం ప్రజల సంతృప్తిని లెక్క వేసుకోవడం వారికి అనుకూలంగా మళ్లీ కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. అయితే కూటమి పార్టీలుగా విజయం దక్కించుకున్న వాటిలో బీజేపీ కీలకమైంది. కేంద్రంలో ఈరోజు మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రంలో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ముఖ్యమైనది. ఇది అందరికీ తెలిసిందే.ఇలాంటి సమయంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తున్న చంద్రబాబుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరచాలన్నటువంటి ఆలోచన బిజెపికి రాకపోవడం చాలా శోచనీయం. ఎందుకంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఏడాదిపాలనపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నా.. బిజెపి నాయకులు ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా తల్లికి వందనం వంటి పథకాన్ని అమలు చేసినప్పుడు కూడా దీనిపై - మిగతా3లో




## నా రాజీనామా కోరే నైతిక హక్కు మీకు లేదు

- బీజేపీపై కర్ణాటక సీఎం ఫైర్
- మహాకుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మరణించారని, అందుకు బాధ్యత వహిస్తూ అక్కడి సీఎం రాజీనామా చేశారా..?
- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోయారని అందుకు బాధ్యత వహిస్తూ ఎవరు రాజీనామా చేశారు


## జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం

- 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతం
- ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు
- తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అధికారులు అంచనాలు రూపొందించాలి
- రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలి
- సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రణాళిక శాఖపై రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఎస్ విజయానంద్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశం పై అధికారులు అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రం - మిగతా3లో



## భాషల ఆధారంగా దేశాన్ని విభజించలేం


- భారత్ ఆకాంక్షలతో కూడుకున్న దేశం
- భాషల ఆధారంగా విభజన జరగడం సరికాదు
- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్
- దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలి

### పునర్విభజనకు

## లైన్ క్లియర్!

ఏపీలో 225 నియోజకవర్గాలు

తెలంగాణలో 119 నుంచి 134కు పెంపు




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు.. తెలంగాణ శాసనసభ స్థానాలు 119 నుంచి 134కు పెంపునకు మార్గం సుగమమైంది. దేశంలో జన గణన - మిగతా3లో



## ఇరాన్ బ్యాంకింగ్ వ్యవస్థపైనా ఇజ్రాయెల్ దెబ్బ!

- ఇరాన్ అణు స్థావరాలపై క్షిపణుల వర్షం
- ఆ దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది
- ఇరాన్‌లో అతిపెద్ద బ్యాంక్ సెఫా బ్యాంక్‌పై ఇజ్రాయెల్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడినట్లు అక్కడి మీడియా వెబ్‌సైట్లలో కథనాలు

## ఇరాన్ అణుకార్యక్రమం.. 'నిజమైన ముగింపే' కావాలి

- కాల్పుల విరమణ కాదు.. ట్రంప్ రియల్ ఎండ్ వ్యాఖ్యలు
- "ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేస్తానని నేను చెప్పలేదు.
- దీనికి కచ్చితంగా ఓ నిజమైన ముగింపు ఉండాలి
- ఇరాన్ పూర్తిగా విరమించుకునేలా ఉండాలి"



# మహిళపై పచ్చ సైకోల అరాచకం



- కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఫైర్
- రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం
- 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?.

**తాడేపల్లి**

చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళపై పచ్చ సైకోల అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు.. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు.. 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?. సాక్షాత్తూ మీరు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే. తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు. ఆమె బిడ్డలు రోదిస్తున్నా సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు. చంద్రబాబు.., మీ హయాంలో జరిగిన అనేక క్రూరమైన ఘటనల్లో ఇదొకటి. పొలిటికల్ గవర్నెన్స్, - మిగతా3లో

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యర్థులకు పాఠ్య పుస్తకాలు బ్యాగులు పంపిణి చేసిన శాసనసభ్యులు మామిడి గోవుందారావు.







**రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కిట్టు కు రూ.2,279 రూ/-ఖర్చు చేస్తోంది...**

**పాఠశాలలో కొత్తగా వచ్చిన కంప్యూటర్లు , బీరువాను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజిఆర్...**

**విద్యార్థులు ఉన్నత లక్ష్యలు సాధించాలి....**


**విద్య వ్యవస్థలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు శ్రీకారం చుడుతున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్..**

**తల్లికి వందనం' విద్యార్థిని విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలియజేశారు..**

**పాతపట్నం జూన్ 17 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో ఆల్ ఆంధ్ర రోడ్డు ప్రక్కన వున్న మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సర్వేపల్లి రాధక్రిష్ణ "విద్యార్థి మిత్ర కిట్" లను పంపిణి చేసిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కూలు పునః ప్రారంభమయ్యే రోజు నాటికి విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు అందిస్తున్నామని ఈ విద్యార్థి మిత్ర కిట్ లో యూనిఫామ్, బెల్ట్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు వర్క్ బుక్స్ బ్యాగు, బూట్లు, డిక్షనరీ, కిట్లో ఉంటాయని ఒక్కో కిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,279/- ఖర్చు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్య వ్యవస్థలో ఎన్నో విప్లవాత్మకమైన వంటి మార్పులు తీసుకొస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా విద్యార్థులలో సృజనాత్మక కూడా అభివృద్ధి చెందే విధంగా అడుగులు వేస్తున్నారన్నారు.గత ప్రభుత్వంలా ప్రచార ఆర్భాటాలకు పోకుండా విద్యార్థులకు అందించిన కిట్ లపై ఎటువంటి పార్టీకి సంబంధించిన గుర్తులు లేకున్నా కిట్ అందించారని కొనియాడారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో పాటు ఉచిత మధ్యాహ్న భోజనం పథకం అందిస్తుందని, దీనివలన పేద పిల్లల తల్లిదండ్రులకు కొంచెం భారం తగ్గుతుంది అన్నారు. అలాగే ఇటీవలే "తల్లికి వందనం పథకం" ద్వారా ప్రతి విద్యార్థిని విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేశారని అన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం పథకంపై తల్లిదండ్రులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,మండల నాయకులు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఇరాన్‌లో ఏదో జరగబోతోంది.. సిట్యుయేషన్ రూమ్‌కు ట్రంప్!

**ఇంటర్నెట్‌డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఆ నగరాన్ని ప్రజలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదని అభిప్రాయపడ్డారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని అక్కడి మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలను భూగర్భంలో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ-57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి.



**ఫార్డోను ధ్వంసం చేయడం..**

**అమెరికాకు అత్యంత కీలకం**

ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతానికి పైగా శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాల్లో నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

**అణుకేంద్రాలపై దాడి..?**

ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగి రానుండటంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ-57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సిందే. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి-2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. ఆ దేశ విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలూ వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన ఫైటర్‌జెట్లను మోహరిస్తుండటం టెన్షన్ పెంచుతోంది.

అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ "ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్‌సన్‌కు వివరించండి" అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది.

**కాల్పుల విరమణ కంటే పెద్దదే..!**

మరోవైపు, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. "నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళ్తున్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు.

# ఇరాన్ అణుకార్యక్రమం.. 'నిజమైన ముగింపే' కావాలి

**వాషింగ్టన్:** ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య దాడులు ఉద్ధృతమైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం దిశగా ప్రయత్నాలు చేయాలని గతంలో చెప్పిన ఆయన.. తాజాగా పూర్తి భిన్నమైన వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణను తాను కోరుకోవడం లేదన్నారు. అయితే, ఇరాన్ అణు సమస్యకు 'నిజమైన ముగింపు' ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కెనడాలో జరుగుతున్న జీ-7 శిఖరాగ్ర సమావేశం నుంచి అర్ధాంతరంగా అమెరికాకు పయనమైన ట్రంప్.. ఎయిర్ ఫోర్స్ వన్ ( అమెరికా అధ్యక్షుడి విమానం)లో విలేకరులతో మాట్లాడారు.



ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ఐదో రోజు కొనసాగుతోంది. యుద్ధం తీవ్రతరం కావొచ్చని.. పశ్చిమాసియా నుంచి ఈ ఉద్రిక్తతలు మిగతా ప్రపంచానికి విస్తరించవచ్చనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుస ప్రకటలను, చేష్టలను, చర్యలను అన్వయించుకుంటున్నారు. అయితే.. ట్రంప్ మాత్రం ఊహకందని రీతిలో స్పందిస్తున్నారు. జీ7 సదస్సు నుంచి ఎయిర్‌ఫోర్స్ వన్‌లో బయల్దేరే ముందు తాను కాల్పుల విరమణ కోసం ప్రయత్నించడం లేదని.. అంతకు మించి ఉత్తమమైన మార్గం కోసం ప్రయత్నిస్తున్నానని మీడియా ప్రతినిధులతో అన్నారు. కాల్పుల విరమణ కాదు.. నిజమైన ముగింపు కోసం ప్రయత్నిస్తున్నాం. అది నిజమైన ముగింపుగా ఉండనుంది అని ట్రంప్ పేర్కొన్నట్లు బీబీసీ ఒక కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ప్రకటించడంపై ట్రంప్‌కు ప్రశ్న ఎదురైంది. ప్రస్తుతానికి అంతా సవ్యంగానే జరుగుతోంది. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లో అణు ఆయుధాలు కలిగి ఉండడానికి వీల్లేదు అని స్పష్టం చేశారాయన. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతాయన్న ట్రంప్.. రాబోయే రెండు రోజుల్లో మీరే చూస్తారని, అప్పటిదాకా ఎవరూ వెనక్కి తగ్గకపోవచ్చని సీబీఎస్ జర్నలిస్టును ఉద్దేశించి వ్యాఖ్య చేశారు. ట్రంప్ వ్యాఖ్యలను బట్టి అమెరికా నుంచి దౌత్య వేత్తలను ఇరాన్‌తో చర్చలకు పంపించవచ్చని రాయిటర్స్ ఓ కథనం ఇచ్చింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ లేదంటే పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్‌లలో ఎవరో ఒకరిని పంపొచ్చని ఆ కథనం ఉటంకించింది. ఇరాన్ నుంచి ప్రపంచానికి అణు ముప్పు పొంచి ఉందని చెబుతూ.. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరిట జూన్ 13వ తేదీ నుంచి దాడులు మొదలు పెట్టింది ఇజ్రాయెల్. ప్రతిగా ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు జరుపుతోంది. ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలతో ఒకవైపు ఇరుదేశాల్లో ప్రాణ నష్టంతో పాటు మరోవైపు చమురు మార్కెట్ కుదేలు అవుతోంది. ఈ క్రమంలో.. జీ7 సదస్సును కుదించుకుని మరీ హడావిడిగా వాషింగ్టన్ బయల్దేరారు అధ్యక్షుడు ట్రంప్. అయితే కాల్పుల విరమణ కోసం ట్రంప్ ప్రతిపాదన చేశారంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ప్రకటించగా.. కాసేపటికే అందులో వాస్తవం లేదని ట్రంప్ కొట్టిపారేశారు. జరగబోయేది మేక్రాన్‌కు తెలియదని.. అది కాల్పుల విరమణకు మించే ఉంటుందని ట్రంప్ సోషల్ ట్రూత్ వేదికగా ప్రకటించారు. న్యూక్లియర్ ఎలాంటి అణ్వాయుధాలను కలిగి ఉండడానికి వీల్లేదంటున్న ట్రంప్.. టెహ్రాన్‌ను తక్షణమే ఖాళీ చేయాలంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈలోపు.. ఆయన సిట్యుయేషన్ రూమ్‌లో జాతీయ భద్రతా మండలితో భేటీ అవుతుండడంతో 'ఏదో జరగబోతోందంటూ' చర్చ నడుస్తోంది.

## శానిటేషన్ సెక్రటరీ లతో సమావేశం నిర్వహించిన మునిసిపల్ కమిషనర్



**బద్వేల్ జూన్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు శానిటేషన్ సెక్రటరీలతో మున్సిపల్ కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా సెక్రెటరీ లు చర్యలు తీసుకోవాలన్నారు. తోపుడు బండ్ల వారికి డస్ట్ బిన్ లు ఇచ్చినప్పటికీ చెత్త రోడ్డుపైన వేస్తున్నారని, చాలా మంది షాప్ యజమానులు కూడా చెత్త రోడ్డుపైన వేస్తున్నారని, సెక్రెటరీ లు ఫీల్డ్ లో తిరిగి రోడ్లపైన చెత్త వేసే వారికి జరిమాన విధించాలని వారికి సూచించారు. డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు ప్రతి షాప్ కు తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తోపాటు శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## సీతంపేట గ్రామంలో వాటర్ సమస్య పరిష్కారం దొరికింది.



**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.** సీతంపేట గ్రామంలో ప్రజలందరూ సహకారంతో అధికారులకు ముఖ్యంగా అధికారుల సహకారంతో అక్కడున్నటువంటి యతపేటలో ఉన్నటువంటి సమస్యను వేరుచేసి హరి డాక్టర్ గారు సైట్ లో నుంచి కాలువను ఏర్పాటు చేసి మంచినీటి సమస్యను పరిష్కరించుటకు తమ కృషి చేయడం జరిగింది గ్రామ ప్రజలందరూ తరపున సహకరించిన వారందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను

## అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే మార్గాలు.. 'నో ఫ్లైయింగ్ జోన్'గా..!

**శ్రీనగర్:** మంచు లింగాన్ని దర్శించుకోవడానికి ఏటా వేల మంది యాత్రికులు అమర్‌నాథ్ యాత్రకు వెళ్తారు. ఈ ఏడాది కూడా మరికొద్ది రోజుల్లో ఈ వార్షిక యాత్ర ప్రారంభం కానుంది. అయితే, ఇటీవల పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఈ యాత్రకు భద్రతను కట్టుదిట్టం చేసింది. ఇందులో భాగంగానే.. అమర్‌నాథ్ యాత్ర వెళ్లే అన్ని మార్గాలను 'నో ఫ్లయింగ్ జోన్ 'గా ప్రకటించింది. ఈ మేరకు జమ్మూకశ్మీర్ హోం శాఖ మంగళవారం దీనిపై ఉత్తర్వులు జారీ చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. సాధారణంగా అమర్‌నాథ్ యాత్రకు పహల్గాం మార్గంతో పాటు బాల్తాల్ మీదుగా యాత్రికులు వెళుతుంటారు. ఈ రెండు మార్గాలను 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. ఈ మార్గాల్లో జులై 1 నుంచి ఆగస్టు 10 వరకు మానవ రహిత వైమానిక వాహన వ్యవస్థలు, డ్రోన్లు, బెలూన్లు వంటివి ఎగరవేయడంపై నిషేధం విధించారు. అయితే, అత్యవసర వైద్య తరలింపు, విపత్తు నిర్వహణ, భద్రతా దళాల నిఘా వంటి సందర్భాలలో ఈ ఆంక్షలు వర్తించబోవని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీటికి సంబంధించిన పూర్తి ఎస్‌వోపీని త్వరలోనే జారీ చేస్తామని అధికారులు వెల్లడించారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా సజావుగా, శాంతియుతంగా సాగడానికి ఈ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. అంతేగాక, యాత్రికులకు అదనపు రవాణా సదుపాయాలను కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

## నా రాజీనామా కోరే నైతిక హక్కు మీకు లేదు..

బీజేపీ తీరుపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నెల 4న చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటకు బాధ్యత వహిస్తూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ హోంమంత్రి పరమేశ్వర రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఫ్రీడమ్ పార్కులో బీజేపీ ఆందోళనకు దిగడంపై సిద్ధరామయ్య స్పందించారు. తనను రాజీనామా చేయమని డిమాండ్ చేసే నైతిక హక్కు బీజేపీకి లేదని సిద్ధరామయ్య మండిపడ్డారు. మహాకుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మరణించారని, అందుకు బాధ్యత వహిస్తూ అక్కడి సీఎం రాజీనామా చేశారా..? అని ఆయన ప్రశ్నించారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోయారని అందుకు బాధ్యత వహిస్తూ ఎవరు రాజీనామా చేశారని నిలదీశారు. అంతకుముందు నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలి 140 మంది మరణించారని, అందుకు బాధ్యత తీసుకుని ఎవరూ రాజీనామా చేయలేదు ఎందుకని సిద్ధరామయ్య ప్రశ్నించారు. అయినా నన్ను నేను రక్షించుకోవడానికి ఈ ఉదాహరణలు చెప్పడంలేదని, రాష్ట్రంలో ఏది జరిగినా ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం కరెక్టు కాదని అన్నారు.

## ఇరాన్ బ్యాంకింగ్ వ్యవస్థపైనా ఇజ్రాయెల్ దెబ్బ!

ఇంటర్నెట్‌డెస్క్: ఇరాన్ అణు స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ ఆ దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే అక్కడి బ్యాంకులపై సైబర్ దాడులకు పాల్పడుతోంది. దీంతో వినియోగదారుల సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఇరాన్‌లో అతిపెద్ద బ్యాంక్ సెఫా బ్యాంక్‌పై ఇజ్రాయెల్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడినట్లు అక్కడి మీడియా వెబ్‌సైట్లలో కథనాలు వెలువడుతున్నాయి. ఆ బ్యాంక్ కస్టమర్లు ఏటీఎంల నుంచి నగదు తీసుకునేందుకు వీలుపడటం లేదు. ఇరాన్‌లోని పలు గ్యాస్ స్టేషన్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు సెఫా బ్యాంక్ ద్వారానే జరుగుతుంటాయి. దీనిపై సైబర్ దాడికి పాల్పడితే.. దాని ప్రభావం గ్యాస్ స్టేషన్ల నిర్వహణపైనా పడుతుందని అక్కడి అధికారులు చెబుతున్నారు. అప్రమత్తమైన సాంకేతిక నిపుణులు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. మరోవైపు తాజా పరిస్థితులపై ఇరాన్ సెంట్రల్ బ్యాంక్ అధికార ప్రతినిధి స్పందించారు. బ్యాంకింగ్ సేవలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, సజావుగా సాగుతున్నట్లు చెప్పారు. వినియోగదారులకు సకాలంలో సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

మరోసారి దాడులకు పాల్పడిన ఇజ్రాయెల్

ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న వైమానిక దాడులు ఐదో రోజు కొనసాగుతున్నాయి. అణు స్థావరాలు, కీలక ప్రాంతాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ మరోసారి విరుచుకుపడింది. పశ్చిమ ఇరాన్ ప్రాంతంలో ఫైటర్ జెట్లతో బాంబుల మోత మోగించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ మిలటరీ వెల్లడించింది.

# టీడీపీకి కోవర్టుగా వాసుపల్లి

**విశాఖపట్టణం :** మాజీ ఎమ్మెల్యే కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయా? ఆయన మాటలు ఇప్పుడే ఎందుకు తేడాగా వినిపిస్తున్నాయి? మామీద మీ పెత్తనం ఏంటి? ఎక్కువ చేస్తే? పార్టీ ఆఫీస్ మెట్లు కూడా ఎక్కబోమని ఎందుకు అంటున్నారు? చచ్చేదాకా వైసీపీలోనే ఉంటానని ఒకవైపు చెబుతూనే? మరోవైపు స్వరం మారుస్తున్న ఆ మాజీ ఎవరు? ఆయనకు వచ్చిన ఇబ్బంది ఏంటి? ఉత్తరాంధ్ర వైసీపీలో ఒక్కొక్కటిగా అసమ్మతి స్వరాలు పెరుగుతున్నాయా అంటే? అవును, అలాగే కనిపిస్తోందంటున్నారు పొలిటికల్ పండిట్స్. అందుకు తాజా ఉదాహరణగా? విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ని చూపిస్తున్నారు. అంతకు ముందు సంగతి ఎలా ఉన్నా?. ఇటీవల వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ వేదికగా ఆయన అన్న మాటలు, లేవనెత్తిన ప్రశ్నలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వ్యవస్థ పార్టీ అధినేతకు, తమకు మధ్య అడ్డుగోడగా మారిందన్న మాటల చుట్టూ రకరకాల విశ్లేషణలు పెరుగుతున్నాయి. గతంలో ఆ పోస్ట్‌లో ఉన్న విజయసాయిరెడ్డి చర్యలవల్ల ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10వేల ఓట్లు కోల్పోయామన్న రాజకీయ సూత్రీకరణను తెరపైకి తెచ్చారు వాసుపల్లి. అలాంటి వ్యవస్థ ఇప్పటికీ అవసరమా?? అన్న అభిప్రాయంతో?. ప్రస్తుత కో ఆర్డినేటర్ కన్నబాబును కోట్ చేస్తూ? మాట్లాడ్డాన్ని కాస్త తేడాగానే చూస్తున్నాయట వైసీపీ వర్గాలు. ఇప్పుడు కూడా పాత పద్ధతులనే కొనసాగిస్తామని చెబితే? పార్టీ ఆఫీసులోకి కూడా అడుగు పెట్టబోనంటూ?. తీవ్రమైన వ్యాఖ్యలే చేశారు మాజీ ఎమ్మెల్యే. దీంతో వాసుపల్లి ఆలోచన ధోరణి వైసీపీ లో విస్తృత చర్చ జరుగుతోందట. ఓవైపు కూటమి ప్రభుత్వం ఏడాది వైఫల్యాలపై పోరాటానికి సమాయత్తం అవుతున్న టైంలో?. వాసుపల్లి లాంటి వాళ్ళు పాత చేదు జ్ఞాపకాలతోనే సహవాసం చేయడం ఏంటని మాట్లాడుకుంటున్నాయట పార్టీ వర్గాలు. ఇక్కడ టీడీపీతో పోలిక తీసుకురావడం మరింత ఇబ్బంది మారిందట వైసీపీ నాయకత్వానికి. వాసుపల్లి గణేష్ రాజకీయంగా ఎదిగింది, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచింది టీడీపీలోనే. 2014, 2019లో విశాఖ దక్షిణ స్థానం నుంచి గెలిచారాయన. ఆ సమయంలో నేరుగా చంద్రబాబుతో మాట్లాడే అవకాశం ఉండేదని?కానీ? వైసీపీ అధికారంలో ఉన్నా?ప్రతిపక్షం లో కూర్చున్నా?. నియోజకవర్గ సమస్యల గురించి పార్టీ అధ్యక్షుడు జగన్‌కు నేరుగా రిపోర్ట్ చేసే అవకాశం లేకుండా పోయిందని, అదే అతిపెద్ద సమస్య అంటున్నారట ఈ



మాజీ.వాస్తవానికి 2024 ఎన్నికల ఫలితాలు మిగిలిన నియోజకర్గాలతో పోలిస్తే వాసుపల్లికి అతిపెద్ద షాక్. జనసేన పోటీ చేయడం, ప్రత్యర్థి వంశీకృష్ణ పొరుగు నియోజకవర్గం నుంచి రావడం, రెండు సార్లు గెలిచిన తన అనుభవం అన్నీ కలిసొచ్చి స్వల్ప మెజారిటీతో అయినా.. బయటపడతానని అనుకున్నారట ఆయనకానీ? ఆ అంచనాలను తల్లకిందులు చేస్తూ? ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ 64వేలకు పైగా మెజార్టీతో గెలవడం చూసి వాసుపల్లి నిజంగానే షాకయ్యారన్నది లోకల్ వాయిస్. ఆ తర్వాతనే ఆయన పార్టీలోని అత్యంత కీలకమైన వ్యవస్థని టార్గెట్ చేస్తూ మాట్లాడటం యాధృచ్ఛికం కాకపోవచ్చని అంచనా వేస్తున్నారు విశ్లేషకులు. 2019లో టీడీపీ నుంచి గెలిచి ఏడాది కాలానికే జెండా పీకేశారు ఈ మత్స్యకార నేత. వైసీపీ అధినాయకత్వం సాదరంగా స్వాగతించినప్పటికీ నియోజకవర్గ రాజకీయాలు కంట్లో నలుసుగా మారాయట. అప్పటి వైసీపీ నేత, బ్రాహ్మణ కార్పొరే షన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ వర్సెస్ వాసుపల్లిగా వ్యవహారం నడిచేది. అప్పటి పార్టీ ముఖ్యనేత విజయ సాయిరెడ్డి ప్రమేయంతోనే తాను ఇబ్బంది పడాల్సి వచ్చిందన్న అభిప్రాయం ఆయనలో ఉందట. ఇక ఎన్నికలకు ముందు సుధాకర్ పార్టీ మారిపోయి దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ అయ్యారు. ఇక దక్షిణ నియోజకవర్గం వైసీపీలో తనకు ఇబ్బంది లేదనుకుంటున్న టైంలో చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలో కలకలం రేపుతున్నాయి. ఇప్పుడు ఆయన స్వరం ఎందుకు మారిందన్న చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో అధికారం మారిన వెంటనే ఆయన తిరిగి కూటమికి దగ్గరవుతారని అనుకున్నారు అంతా. గణేష్ కుమార్ మాత్రం ప్రాణం వున్నంత వరకు వైసీపీలోనేనని తేల్చేశారు. అలాంటప్పుడు ఈ అసంతృప్త స్వరం ఎందుకంటే? అందుకు వేరే బలమైన కారణాలున్నాయన్న విశ్లేషణలు నడుస్తున్నాయి. విశాఖ దక్షిణంలో బలపడేందుకు మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ కుటుంబం ప్రయత్నం చేస్తోందట. అలాగే? ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు కూడా యాక్టివేట్ అవుతున్నట్టు సమాచారం. వాళ్ళకు పార్టీలోని సీనియర్లు సహకరిస్తున్నారన్న అనుమానమే ఆయన అసహనానికి కారణం కావచ్చంటున్నారు. అందుకే కో ఆర్డినేటర్ వ్యవస్థను కూడా ప్రశ్నిస్తుండవచ్చన్నది ఓ వాదన. మొత్తం మీద వైసీపీలోని అత్యంత కీలకమైన వ్యవస్థ టార్గెట్‌గా వాసుపల్లి సంధించిన అసంతృప్తి అస్త్రం ఎన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

# అక్కా, చెల్లెళ్ల మధ్య పెరిగిన దూరం

**కర్నూలు :** ప్రముఖ రాజకీయ కుటుంబానికి చెందిన ఆ అక్కచెల్లెళ్ళ మధ్య ఏదో జరుగుతోందా? ఇబ్బంది వచ్చినప్పుడు కూడా కనీసం ఒకర్ని ఒకరు పరామర్శించుకోలేనంత అగాథం పెరిగిపోయిందా? సినిమా, రాజకీయం కలగలిసిపోయిన ట్టుగా ఉండే ఆ సిస్టర్స్ ఎవరు? వాళ్ళ మధ్య సఖ్యత లేదన్న అనుమానాలు ఇప్పుడెందుకు వచ్చాయి? నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిలప్రియను వివాదాలు చుట్టుముడతాయో? లేక ఆమే వివాదాలను వెతుక్కుంటూ వెళ్తారో తెలీదుగానీ? ఎప్పుడూ ఏదోఒక వివాదాస్పద టాపిక్‌తో చర్చల్లో వుంటున్నారు ఆమె. ఆ పరంపరలోనే? తాజాగా వివాదం ఆమె ఖాతాలో పడింది. కాకుంటే? ఈసారి ఇది మరింత తీవ్రమైనది, రక్త సంబంధానికి సంబంధించినదని చెప్పుకుంటున్నారు నియోజకవర్గంలో. దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన ఓ కార్యక్రమానికి వెళ్ళారు అఖిల. అక్కడే? అనుకోకుండా స్పృహ తప్పి పడిపోయారామె. గోవిందిన్నెలో మూలపెద్దమ్మ దేవర గండ దీపం మోశాక స్పృహ తప్పి పడిపోయారు ఎమ్మెల్యే. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి నంద్యాల ఆసుపత్రికి తరలించారు. మరుసటి రోజు వరకు అన్ని పరీక్షలు చేయించుకొని ఎలాంటి అనారోగ్యం లేదని నిర్ధారించుకున్న తర్వాత డిశ్చార్జ్ అయ్యారామె. అటు మూల పెద్దమ్మ దేవర ఉత్సవాలకు అఖిలప్రియ సొంత చెల్లెలు మౌనిక, ఆమె భర్త మంచు మనోజ్ కూడా వచ్చారు. అఖిల పెదనాన్న భూమా బ్రహ్మనంద రెడ్డి ఆహ్వానం మేరకు వాళ్ళు కూడా ఉత్సవాలకు హాజరయ్యారట. కానీ? బ్రహ్మనంద రెడ్డి ఇంటికి అఖిలప్రియ వెళ్ళలేదు. అది వేరే సంగతి. ఇక అఖిల స్పృహ తప్పి పడిపోయిన సమయంలో మౌనిక దంపతులు కూడా అదే ఊళ్ళో ఉన్నారట. కానీ? వాళ్ళు అదేమీ పట్టించుకోకుండా? అమ్మవారి దర్శనం చేసుకొని వెళ్లిపోయారు. అఖిల స్పృహ తప్పి పడిపోయి ఒక రోజంతా ఆసుపత్రిలో వున్నా? సొంత చెల్లి దంపతులు పరామర్శించక పోవడం చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే అఖిలను మంత్రి ఫరూక్, ఇతర ముఖ్య నేతలు, ఆళ్లగడ్డ టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అయినాసరే?. ఘటన



జరిగినప్పుడు అక్కడికి దగ్గర్లోనే ఉన్న సొంత చెల్లి మౌనిక పరామర్శించకపోవడం ఏంటన్నది ప్రస్తుతం నంద్యాల పొలిటికల్ సర్కిల్స్‌లో బిగ్ క్వశ్చన్.ఆ మధ్య జరిగిన దివంగత భూమా శోభానాగిరెడ్డి వర్ధంతి కార్యక్రమానికి మౌనిక, మంచు మనోజ్ వెళ్లిన సందర్భంలోనూ అక్కచెల్లెళ్ళ మధ్య మాటలు లేవు. కేవలం భూమా ఘాట్ కు వెళ్లి నివాళులు అర్పించి అటు నుంచి ఆటే వెళ్లిపోయారు మౌనిక దంపతులు. అప్పుడు అఖిలప్రియ ఇంటికి వెళ్ళలేదట. రెండేళ్ల క్రితం కూడా ఇలాగే భూమా ఘాట్‌కు వెళ్లి అఖిలను కలవకుండానే మౌనిక దంపతులు వెళ్లిపోయారు. వాటన్నిటిని ఇప్పుడు జరిగిన తాజా ఎపిసోడ్‌తో పోల్చి చూసుకుంటున్నవాళ్ళు?. భూమా సిస్టర్స్ మధ్య సత్సంబంధాలు లేవా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట. కొన్నేళ్లుగా ఇద్దరూ కలిసిన సందర్భాలు కూడా లేవట. దీంతో గ్యాప్ గట్టిగా ఉందనే ప్రచారం ఊపందుకుంది. వాస్తవంగా? భూమా కుటుంబానికి సంబంధించి ఇది వ్యక్తిగత విషయమే అయినా? రాజకీయ, సినీ రంగంతో ఉన్న సంబంధాల కారణంగా చర్చనీయాంశం అవుతోంది. అటు తనను పరామర్శించకుండానే మౌనిక, మనోజ్ దంపతులు వెళ్లిపోవడంపై అఖిలప్రియ కూడా ఆసక్తికర వ్యాఖ్యలు కూడా చేశారు. నేను కళ్ళు తిరిగి పడిపోయి హాస్పిటల్ లో ఉంటే? ఆ విషయం వదిలేసి పరామర్శలకు ఎవరు వచ్చారు, ఎవరు రాలేదని మాట్లాడుకోవడం కరెక్ట్ కాదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారామె. అంతవరకు ఓకే అనుకున్నా?. చెల్లెలు తర్వాత ఫోన్లో అయినా పరామర్శించిందా అన్న విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వడంలేదు ఎమ్మెల్యే. ఈ విషయంలో మౌనిక వైపు వాదన మరోలా ఉందట. అఖిల ఆసుత్రిలో చేరే సమయానికి తాము అక్కడి నుంచి వచ్చేశామని, ఆమె పడిపోయిన విషయం తమకు తెలియదని మంచు మనోజ్ వ్యక్తిగత సిబ్బంది చెబుతున్నట్టు సమాచారం. మొత్తమ్మీద ఎమ్మెల్యే భూమా అఖిల అనారోగ్యం ప్రస్తుతం పొలిటికల్ కలర్ పులుము కుంటోంది. అక్క చెల్లెళ్ళ మధ్య ఏదో ఉందని ఊహాగానాలు పెరుగుతున్న క్రమంలో అలాంటిదేం లేదని ఇద్దరూ ఖండించకపోవడాన్ని ప్రత్యేకంగానే చూడాలంటున్నారు.

## అనవసర రాద్ధాంతంతో వైసీపీ

**విజయవాడ :** ఇంటిలో తిరుగుతున్న ఫ్యాన్ కు బేరింగులు బాగుంటేనే దాని నుంచి నలుదిక్కులా గాలి వస్తుంది. శబ్ధం లేకుండా ఫ్యాన్ ఆహ్లాదాన్ని అందిస్తుంది. రాత్రి వేళ సుఖమయ నిద్రను అందిస్తుంది. ఫ్యాన్ లోని ఇతరత్రా పరికరాల కంటే బేరింగులే కీలక భూమిక పోషిస్తాయి. అలాంటి ఫ్యాన్ ను పట్టుకుని ఎన్నికల ప్రచారంలో వైసీపీ అదినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫ్యాన్ ఇంటిలో ఉండాలి.. టీడీపీ గుర్తు సైకిల్ ఇంటి బయట ఉండాలి, ఇక జనసేన గుర్తు గ్లాసు సింకులో ఉండాలంటూ రిథమిక్ డైలాగులు చెప్పిన విషయం గుర్తుండే ఉంటుంది. అయితే ఇప్పుడు వైసీపీ పరిస్థితి చూస్తే? ఆ పార్టీ గుర్తు ఫ్యాన్ కే బేరింగులు పూర్తిగా పాడైపోయాయని చెప్పక తప్పదు.ఇక అసలు విషయంలోకి వస్తే? జగన్ అమలు చేసిన అమ్మ ఒడి మాదిరిగానే కూటమి సర్కారు ఇటీవలే తల్లికి వందనం పేరిట కార్యక్రమాన్ని ప్రారంబించింది. ఈ పథకంపై ఆది నుంచి కూడా తనదైన శైలి విమర్శలు గుప్పిస్తూ వస్తున్న వైసీపి ఎక్కడికక్కడ కూటమి పార్టీలను ప్రత్యేకించి టీడీపీని ఎద్దేవా చేసేందుకు వైసీపీ నేతలు చేయని యత్నం లేదంటే అతిశయోక్తి కాదు. ఈ విమర్శలన్నింటినీ తట్టుకుని మరీ కూటమి సర్కారు తల్లికి వందనాన్ని ఘనంగా ప్రారంభించింది. ముందుగా చెప్పినట్టుగా ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామన్న కూటమి మాట తప్పలేదు. ఫలితంగా ఒక్కో ఇంటిలో ఐదుగురు, ఆరుగురు, కొన్ని కుటుంబాల్లో అయితే ఏకంగా 12 మంది పిల్లలకూ ఈ పథకం అందింది.అయితే పథకం ప్రారంభం అయిన వెంటనే ఈ పథకం అమలు తీరుపై వైసీపీ తనదైన శైలి విమర్శలు గుప్పించడం మొదలు పెట్టింది. తల్లికి వందనం రూ.15 వేల అని చెప్పి రూ.13 వేలు మాత్రమే ఇచ్చారన్న వైసీపీ?మిగిలిన రూ.2 వేలు లోకేశ్ ట్యాక్స్ కింద లోకేశ్ ఖాతాలకు మళ్లాయని ఆరోపించింది. ఈ ఆరోపణలపై టీడీపీ చాలా వేగంగా రియాక్ట్ అయ్యింది. అమ్మ ఒడిలో మీరు కూడా రూ.2 వేలు కట్ చేశారు కదా..మరి నాడు జగన్ ఖాతాలోకి వెళ్లాయా? అని ప్రశ్నించిన టీడీపీ? లోకేశ్ ఖాతాలోకి రూ.2 వేలు చేరినట్లుగా నిరూపించాలని డిమాండ్ చేసింది. ఈ విషయంలో స్వయంగా లోకేశే రంగంలోకి దిగి డెడ్ లైన్ విధించడంతో వైసీపీ సైలెంట్ అయిపోయింది. సారీ చెప్పాలని లోకేశ్ హెచ్చరించినా ఏదో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ మిన్నకుండిపోయింది.ఇక ఆదివారం ఉదయం నుంచి వైసీపీ ఈ పథకంలో బారీ ఎత్తున అవినీతి జరిగిందంటూ ఊదరగొట్టింది. ఒక తల్లికి 360 మంది పిల్లలు ఉన్నారని, వారందరికీ తల్లికి వందనం కింద డబ్బులు వేశారని, అలాగే చాలా మంది పేర్ల కింద 150, 100.. ఇలా ఇష్టారాజ్యంగా పిల్లల పేర్లు రాసుకుని టీడీపీ నేతలు ఈ పథకం డబ్బులను కాజేశారంటూ ప్రచారం మొదలెట్టింది. అయితే ఈ ఆరోపణలపైనా టీడీపీ మరింత వేగంగా రియాక్ట్ అయ్యింది. తల్లికి వందనం పథకాన్ని తాము అనాథ శరణాలయాల పిల్లలకూ అమలు చేస్తున్నామని చెప్పిన టీడీపీ? ఆ పెద్ద పెద్ద సంఖ్యలన్నీ రాష్ట్రంలోని ఆయా అనాథ శరణాలయాలకు చెందిన జాబితాలేనని తేల్చిచెప్పింది. అయినా ఏదో జాబితాల్లో దొరికింది కదా అని క్షేత్ర స్థాయి పరిశీలన లేకుండానే విమర్శలు చేస్తే ఇలానే ఉంటుంది మరీ.

## జాతీయ స్థాయికి మించి పెరిగిన ఏపీ తలసరి ఆదాయం

-మొదటిపేజీ తరువాయి

స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలని సూచించారు. సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామస్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్రస్థాయిలో పోటీతత్వం పెరుగుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు చేయడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

**స్వర్ణ ఆంధ్ర విజన్ చర్చ**

స్వర్ణ ఆంధ్ర విజన్ ఏ2047ని పకడ్బందీగా అమలు చేయడం కోసం సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలు కోసం యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించాలని సీఎం నిర్ణయించారు. 48 నెలల పాటు పనిచేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున యంగ్ ప్రొఫెషనల్స్‌ని నియమించాలని అధికారులకు సూచించారు. ఏపీవ్యాప్తంగా 175 మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకానికి అనుమతిస్తూ సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు.

**ఏపీలో ఇకపై ప్లాస్టిక్ రహిత నగరాలు: సీఎం చంద్రబాబు**

అలాగే.. సర్క్యులర్ ఎకనామి సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఏపీలో ఇకపై ప్లాస్టిక్ రహిత నగరాలు ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీ లోగా ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, 4 ప్రధాన నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని పూర్తిగా అరికట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగ్స్ వినియోగం పెంచాలని సూచించారు. అలాగే 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## పునర్విభజనకు లైన్ క్లియర్!

-మొదటిపేజీ తరువాయి

చేపట్టడానికి అనుమతిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. జనగణన వచ్చే ఏడాది పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్ సభ, శాసనసభ స్థానాల పునర్వి భజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. రాజ్యాంగంలోని 170వ అధికర ణలోని సెక్షన్-15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్ర ప్రదేశ్లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టా లని విభజన. చట్టం-2014లో సెక్షన్-26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది.

## మహిళపై పచ్చ సైకోల అరాచకం

-మొదటిపేజీ తరువాయి

రెడ్‌బుక్ పేరిట మీరు నెలకొల్పిన దుష్ట సంప్రదాయంలో భాగంగా మీరు, మీ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిపోయి చేస్తున్న దుర్మార్గాలకు మహిళలు, యువతులు, బాలికలు ఇలా ఎందరో బలైపోతున్నారు. ఈ ఘటనతోపాటు, ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలి’ అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## ఏడాది సంబురాల్లో కనిపించని కమలం

-మొదటిపేజీ తరువాయి

ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించలేదు. దీనివల్ల అనేకమంది మహిళలకు లబ్ధి జరుగుతోందని ఒక ప్రెస్ మీట్ గాని ఒక ప్రకటన గాని విడుదల చేయలేదు.అలాగే పింఛన్ల పెంపు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి వాటిపై కూటమి పాలకులు ఒకవైపు ప్రకటనలు చేస్తున్న బిజెపి పక్షాన ఎవరు నోరు ఎత్తటం లేదు. మరి దీన్ని ఎలా చూడాలి? ఏ విధంగా అర్థం చేసుకోవాలి అంటే రేపు ఏదైనా ప్రజల్లో అసంతృప్తి రగిలి అసంతృప్తి కారణంగా విమర్శలు చేస్తే మా తప్పులేదు అని తప్పించుకునే దారి బిజెపిలో కనిపిస్తోందా? లేకపోతే రేపు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తే దానికి మాకు సంబంధం లేదు మేము నిమిత్త మాత్రులం అని తప్పించుకునే దారి కనిపిస్తోందా అంటే అవునని అంటున్నారు పరిశీలకులు.కూటమి ప్రభుత్వంలో ఏం చేసినా అది మూడు పార్టీలకు వర్తిస్తుంది. రేపు ఓట్లు అడిగే విధానాన్ని పరిశీలిస్తే మూడు పార్టీల పరంగానే ప్రజల్లోకి వెళ్లాలి. మూడు పార్టీల పరంగానే ప్రజలను ఓట్లు అభ్యర్థించాలి. ఈ విషయంలో బిజెపి నాయకులు అనుసరిస్తున్న ధోరణి ప్రధానంగా చర్చగా మారింది. ఇది సరికాదని ప్రజల్లోకి రావాలనేది కూటమి పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సూచిస్తున్నారు. నిజానికి గత ఎన్నికల్లో విజయం ఎలా ఉన్నా వచ్చే ఎన్నికల నాటికి ఈ ఐదేళ్ల పాలనను చూసి మాత్రమే ప్రజలు ఓటేస్తారు తప్ప జగన్ పై విమర్శలు చేయడం ద్వారా ఓట్లు ఎంతవరకు పడతాయి అనేది చూడాలి.కాబట్టి మళ్ళీ ఎన్నికల్లో విజయం దక్కించుకోవాలన్నా.. మళ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించాలన్నా కూడా అందరూ కలిసికట్టుగా సంయుక్తంగా ప్రజల మధ్య ఉండడం ప్రజల సమస్యలు పట్టించుకోవడం ముఖ్యం. సంతృప్తిని కూడా అంచనా వేసుకోవడం వంటివి బిజెపి నాయకులు కూడా చేయాల్సిన అవసరం ఉందనేది పరిశీలకులు చెబుతున్న మాట. మరి కమల నాథులు ఏమంటారో చూడాలి.

## ఇప్పుడు కాకపోతే ఎప్పుడంటున్న జనసేన ఎమ్మెల్యేలు

**ఏలూరు :** 24 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తిరుగులేని ఆధిపత్యాన్ని చూపించింది జనసేన. జిల్లాలోని ఆరు సీట్లలో పోటీ చేసి అన్ని చోట్ల విజయం సాధించి కంచుకోటగా నిలబడింది. అలాంటి జిల్లాలో పార్టీ అధినేత ఆశించిందొకటి.. ఎమ్మెల్యేలు చేస్తున్నదొకటి అన్నట్టుగా తయారైందట పరిస్థితి. ఇక్కడి నుంచి తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన జనసేన నేతలు.. మళ్ళీ అవకాశం వస్తుందో లేదో? భవిష్యత్తు సంగతి మనకెందుకు, దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుందామన్నట్టు ఆత్రంగా వ్యవహరిస్తున్నారట. గీత దాటుతూ? ఇప్పుడు కాకుంటే ఇంకెపుడు అన్నట్టుగా చేస్తున్న పనులు చూసి జనసేన నేతలే అవాక్కవుతున్నట్టు చెప్పుకుంటున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి తొలిసారి అసెంబ్లీకి వెళ్ళిన వారిలో నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఉంగుటూరు శాసనసభ్యుడు పత్సమట్ల ధర్మరాజు ఉన్నారు. ఇక సీనియర్ నాయకుల లిస్టులో భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, నిడదవోలు ఎమ్మెల్యే కమ్ మంత్రి కందుల దుర్గేష్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఉన్నారు.సీనియర్ల సంగతి పక్కనపెడితే పోలవరం, నర్సాపురం, ఉంగుటూరు ఎమ్మెల్యేల అనుచరులు మాత్రం దున్నేస్తున్నారన్న టాక్ ఉంది జిల్లాలో. ఏ పనిచేయాలన్నా, ఏ కాంట్రాక్ట్ దక్కించుకోవాలన్నా, మద్యం వ్యాపారం చేయాలన్నా? షాడోలుగా మారిన ఎమ్మెల్యేల అనుచరగణానికి భారీగా ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. మంచా చెడా అన్నదాంతో సంబంధం లేదు. పని ఏదైనా సరే?? ఫిక్స్ చేసిన పర్సంటేజ్ ముట్టజెపితే చాలు?. పూర్తి స్థాయిలో సహకరిస్తారట. ఆయా నియోజకవర్గాల్లో ఇది ఓపెన్ టాక్ అంటున్నారు. నరసాపురంలో ఓఎం బొమ్మిడి నాయకర్ సోదరుడితో సహా మరికొంత మంది నేతలు ప్రతి పనికీ? ఓ రేటు ఫిక్స్ చేస్తున్నారన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఇటీవల సివిల్ తగాదాల్లో సైతం ఎమ్మెల్యే మనుషులు తలదూర్చి సెటిల్మెంట్స్ చేయడం వివాదాస్పదమవుతున్నట్టు చెబుతున్నారు. నరసాపురం నియోజకవర్గంలో ఏ వ్యాపారం మొదలుపెట్టాలన్నా? ముందు నాయకర్‌కు కావాల్సిన వాళ్ళని కలిస్తేనే? పనవుతుందని, వాళ్ళకు సమర్పించుకోకుంటే? ఏ పనీ చేయలేరన్న ప్రచారం జోరుగా ఉంది. మట్టి తవ్వకాల విషయంలో జనసేన నేతల ఆగడాలపై? మిత్రపక్షం టీడీపీ నాయకులే ఫిర్యాదు చేసేవరకు వెళ్ళిందంటే? పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నది లోకల్ వాయిస్. ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు, తమ సామాజికవర్గానికి చెందిన వారితో సెటిల్మెంట్స్‌లాంటి ఆరోపణలు పెరుగుతున్నాయి. తొలిసారి ఎమ్మెల్యే అయిన నాయకర్ సలహాదారులు, సెటిల్మెంట్ చేసే బ్యాచ్‌తో పెద్ద కోటరీనే ఏర్పాటు చేసుకున్నారని జనసేన నేతలే గుసగుసలాడుకుంటున్నారట. ఇక పోలవరం విషయంలోనూ ఇదే పరిస్థితి.ఎమ్మెల్యే మనుషులమంటూ కొంతమంది అక్రమాలకు తెరలేపడంతో నియోజకవర్గంలో చులకన భావం ఏర్పడుతోందని తెగమధన పడిపోతున్నారట తెలుగు తమ్ముళ్ళు. జనసేన ఎమ్మెల్యే పనులు తమకు తలవంపులు తెస్తున్నాయన్నది వాళ్ళ వాదనగా తెలుస్తోంది. మొత్తం ఏడు మండలాల్లో ఎమ్మెల్యే షాడోస్‌ని పెట్టుకుని బీభత్సంగా వసూళ్ళకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు పెరుగుతున్నాయి.

# వీధి కుక్కల నుండి పసి పిల్లల ప్రాణాలకు రక్షణ కల్పించాలని మున్సిపల్ కార్యాలయం ముందు సీపీఐ, వైఎస్ఆర్సిపి ధర్నా



నా కుమారునికి జరిగినట్లు మరే పిల్లవాడికి జరగకూడదు బాధితుని తండ్రి రాజేష్

బాధిత కుటుంబానికి వైద్య ఖర్చులు మున్సిపల్ అధికారులే భరించాలి

సీపీఐ, వైఎస్ఆర్సిపి డిమాండ్

**నంద్యాల జిల్లా : బ్యూరో జూన్ 17(ప్రజా జ్యోతి)** బేతంచర్ల పట్టణంలో కుక్కల నుండి పసిపిల్లల ప్రాణాలను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా, వైయస్సార్సీపి పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ముందుగా కుక్క కరిచిన చిన్నపిల్లాడు ప్రణీత్ కుటుంబాన్ని సీపీఐ, వైఎస్ఆర్సిపి నాయకులు వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి జరిగిన కుక్కల దాడి గురించి కుటుంబ సభ్యులతో తెలుసుకొని తీవ్రమైన విచారణ వ్యక్తం చేశారు, అనంతరం మున్సిపల్ కార్యాలయం చేరుకొని జరిగిన సంఘటనపై ధర్నా నిర్వహించి పైవారు మాట్లాడుతూ... పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో చిన్నపిల్లాడిని కుక్కలు కరిచి చనిపోయిన సంఘటన మరువక ముందే నాలుగు రోజుల కిందట బోయపేటలోని ఆరు సంవత్సరాల చిన్న పాపని కరవడం జరిగిన సంఘటన మరువక ముందే మళ్లీ నిన్నటి దినం సోమవారం నాడు హనుమ నగర్ కాలనీకి చెందిన రాజేష్, మౌనిక దంపతుల కుమారుడు ప్రణీత్ రెండున్నర సంవత్సరాల వయసు గల చిన్నపిల్లాడు ఇంటి ముందే ఆడుకుంటూ ఉండగా సుమారుగా నాలుగు కుక్కలు వచ్చి దాడి చేయడంతో పిల్లవాడు ఏడ్చిన అరుపులు ప్రాణాలను కాపాడడం జరిగిందని ప్రభుత్వ అధికారులు కుక్కలు నియంత్రిస్తున్నాం అని చెప్తున్నారు తప్ప పలుమార్లు సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం స్పందించి మరోమారు ఇలాంటి సంఘటనలు జరగకుండా పట్టణంలోని ప్రజలకు చిన్న పిల్లలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, చిన్న పిల్లలు, విద్యార్థులు, పట్టణంలోని వాహనదారులకు వీధి కుక్కల నుండి ఎలాంటి ప్రమాదం జరగకుండా భద్రత కల్పించాలని, పట్టణంలోని చికెన్ మటన్ మాంసం విక్రయ కేంద్రాల వారు వేస్టేజ్ అంతా బహిరంగ ప్రదేశంలో పడేయడం ద్వారా వాటిని తిని అలవాటు పడిన కుక్కలు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నాయని చికెన్ మటన్ సెంటర్లు మరియు టిఫిన్ సెంటర్స్, భోజన హోటల్స్ పై కఠినమైన చర్యలు తీసుకొని వారికి నోటీసులు ఇచ్చి షాపులను, హోటల్స్, టిఫిన్ సెంటర్స్ ను సీజ్ చేసి లక్ష రూపాయలు జరిమానా విధించాలని, బాధితుడు ప్రణీత్ వైద్య ఖర్చులను మున్సిపల్ అధికారులే భరించాలని డిమాండ్ చేశారు సీపీఐ పట్టణ కార్యదర్శి పి.నాగరాజు మాట్లాడుతూ పట్టణంలో విపరీతమైన కుక్కలు ఉన్నాయి వాటిని నియంత్రించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు బుగ్గన భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడద తీవ్రమైందని ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని కుక్కలను నియంత్రించాలని దీనికి ప్రజలు కూడా సహకరిస్తారని అన్నారు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయని విద్యార్థులు పాఠశాలకు వచ్చి వెళ్లే సమయాల్లో ఏ దారిలో నుంచి ఏ కుక్క వచ్చి దాడి చేస్తుందో తెలియని పరిస్థితి ఉందని ముఖ్యంగా విద్యాసంస్థలు, అంగన్వాడి సెంటర్స్ ఉన్న ప్రాంతాల్లో కుక్కలు లేకుండా నియంత్రించాలని కోరారు అనంతరం సీపీఐ, వైఎస్ఆర్సిపి, ఏఐఎస్ఎఫ్ నాయకులు మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు స్పందించిన కమిషనర్ కుక్కల నియంత్రణకై ఈరోజు సిబ్బందితోపాటు కుక్కలు పట్టేవాళ్ళు వీధుల్లోకి వెళ్లారని వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని దీనికి ప్రజలు నాయకులు అందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బాధితుని తండ్రి రాజేష్, మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఇబ్రహీం, మధు, ఖాజ, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు సీపీఐ, మండల సహాయ కార్యదర్శులు తిరుమలేష్, దస్తగిరి, రాందాసు, నాగరాజు, షరీఫ్, శ్రీను, వేణు, బబ్లు, శంకర్, వైఎస్ఆర్సిపి నాయకులు ఎద్దులన్న, వలి, కమాల్, అడపాల తిరుమలేష్, సందాని, చింటూ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్, మధు, నాయకులు కార్తీక్ సాయి మహేష్ తదితరులతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతులకు నెల,నెలకు ప్రతి నెల ఐదువేల రూపాయలు ఫించన్ ఇవ్వాలి.



**వెల్దుర్తి మండలం (ప్రజా జ్యోతి రిపోర్టర్) 17-06-2025** కర్నూలు జిల్లా క్రిష్ణ గిరి మండలం అమకదాడు గ్రామానికి చెందిన రైతు చిన్న తిమ్మయ్య ను హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పాండురంగ స్వామి ఆలయ నిర్వాహకులు శివజీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి చేతుల మీదుగా సన్మానించారు. ఈసందర్భంగా హరి సింహ నాయుడు మాట్లాడుతూ రాయలసీమలో వర్షాధారం మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి సరిగా లేదని, కుటుంబాలను వ్యవసాయం మీద పోషించు కోవడం చాలా కష్టంగా వుందని అప్పుల భారం తో అల్లాడుతున్నారని, విత్తనాలు, ఎరువులు, కూలీలు అన్ని ఖరీదుగా మారి రైతులను మరింత కష్టంగా మారుస్తున్నాయని ఇదే పరిస్థితులు కొనసాగితే రైతులు కనబడకుండా పోతారని ఇప్పటికే రాయలసీమలో 30 శాతం మంది రైతులు వ్యవసాయాన్ని మానుకొని వేరే వ్యాపారాలు చూసుకున్నారని, రాబోయే తరాలలో రైతులు వ్యవసాయాన్ని చేయాలంటే రైతులకు నెల,నెలకు ప్రతి నెల కనీసం ఐదు వేల రూపాయలు రైతు ఫించన్ ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులను వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ జీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి, హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహా నాయుడు, వైద్యం రామనాయుడు, రైతులు పాల్గొన్నారు

## ప్రైవేట్ స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి..

సబ్ ఇన్స్పెక్టర్. కృష్ణమూర్తి..

సబ్ ఇన్స్పెక్టర్. ఎన్ సి మల్లికార్జున..






**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల పరిధిలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్లు తప్పనిసరిగా స్కూల్ బస్సులు మరియు విద్యార్థులను తీసుకువెళ్లే ఆటోలను ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ సామర్థ్య పరీక్షలు ( ఫిట్నెస్) చేయించకుండా విద్యార్థులను పాఠశాలకు చేరువేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తుగ్గలి, జొన్నగిరి, ఎస్ఐలు తెలిపారు. ఎస్పైలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఫిట్నెస్ లేకుండా సామర్థ్యానికి మించి వాహనాలు నడిపి నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బ్రేకులు మరియు సేఫ్టీ ఫైర్ ఫస్ట్ కిట్ తప్పనిసరిగా ఉండాలని అలా చేయించకుండా, టాక్స్ లు కట్టకుండా బస్సులు నడపడం చే ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. కండిషన్ లేకుండా, బ్రేక్ చేయించకుండా నిబంధనలకు విరుద్ధంగా బస్సులు ఆటోలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏదైనా జరగరానిది జరిగితే పూర్తి బాధ్యత పాఠశాల యాజమాన్యం దే అని వారు తెలిపారు.

## గుమ్మకోట గ్రామ సచివాలయంలో శ్రీమంతాలు నిర్వహించిన అంగనవాడి సిబ్బంది.



**అనంతగిరి జూన్. 17 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్ .** మండలం గుమ్మకోట గ్రామపంచాయతీ సచివాలయంలో అంగనవాడి సిబ్బంది మంగళవారం నాడు నలుగురు గిరిజన మహిళలకు శ్రీమంతాలు జరిపారు ఈ కార్యక్రమానికి గుమ్మ కోట గ్రామపంచాయతీ సర్పంచ్ పాగిఅప్పారావు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.భీమరాజు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నానాజీ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ఆశీర్వదించారు.

## మంచినీటి పైప్లైన్ లీకేజీ పనులను చేయించిన 14 వ వార్డు ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లప్ప



**గుంతకల్లు జూన్ 17 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాలు మేరకు పట్టణంలోని 14 వార్డు నందు కథలుగేరి మంచినీళ్ల ట్యాంకు వద్ద రోడ్డు కంప్రెసర్ తో పైప్ లైన్ లీకేజీ పనులను మునిసిపల్ వర్కర్స్ తో చేయించిన14వార్డు ఇన్చార్జ్ ఎన్.పద్మావతి, 14 వార్డు ప్రధాన కార్యదర్శి జి.ఆర్.చిన్న ఎల్లప్ప,తాటాకుల కృష్ణ వాల్మీకి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో రెడ్డీపోగు కరెన్న



(70) అతని భార్య దస్తగిరమ్మ, 4. కుమార్తెలు, ఒక కుమారుడు, కుటుంబ యజమాని రెడ్డిపోగు కర్రె న్నగారు గ్రామపంచాయతీ కార్మికుడుగా పని చేస్తూ కుప్పకులాడు. కొత్తపేట కాలనీ వద్ద మరణించడం జరిగింది. అంత్యక్రియలకు గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి తనయుడు ఎల్లస్వామి 10 వేల రూపాయలు.ఆర్థికసహాయం అందచేశారు.ఆ కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామకార్యదర్శి కృష్ణవేణి. గ్రామస్తులు పాల్గొన్నారు

## నల్లపల్లి సుంకలమ్మ దేవరగా కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు-గుత్తి జూన్ 17 (ప్రజా జ్యోతి):** గుత్తి మండలం ఉతకాలు గ్రామం వైకాపా సీనియర్ నాయకులు హరి నిర్వహించిన నల్లబల్లి సుంకులమ్మ దేవర కార్యక్రమంలో గుంతకల్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకులు ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ భీమలింగప్ప,వైస్సార్సీపీ జిల్లా మునిసిపల్ వింగ్ అధ్యక్షులు సుంకప్ప, వైటి చెరువు గ్రామం వైస్సార్సీపీ సీనియర్ నాయకులు జయాన్న, ఇమాంపురం సర్పంచ్ సురేంద్ర ,నాగసముద్రం సీనియర్ నాయకులు నరసింహులు, సీనియర్ నాయకులు కదిరిపల్లి ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనా వైఫల్యాల పై "వెన్నుపోటు

పుస్తకావిష్కరణ చేసిన పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..



**పాతపట్నం జూన్ 17, ప్రజా జ్యోతి న్యూస్** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్ఆర్సీపీ వెన్నుపోటు పుస్తకావిష్కరణ పాతపట్నం లోని వైస్సార్సీపీ కార్యాలయం లో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గం లోని ఐదు మండలాల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న చంద్రబాబు నాయుడు పాలన లో అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు.

## మహారాణి ఝాన్సీ లక్ష్మీబాయి 167 వ వర్ధంతి



**పాతపట్నం జూన్ 17 ప్రజా జ్యోతి న్యూస్..** మహారాణి ఝాన్సీ లక్ష్మీబాయి 167 వ వర్ధంతి కార్యక్రమం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాతపట్నంలో ప్రిన్సిపాల్ పట్ట పద్మావతి అధ్యక్షతన, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. మొదటిగా ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహానికి జాతీయ నూలు పోగులు వేసి నివాళులు అర్పించారు ,ఝాన్సీ లక్ష్మీబాయి జీవితచరిత్ర పై వక్తృత్వ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి ట్రస్ట్ తరపున ఝాన్సీ లక్ష్మీబాయి జీవిత చరిత్ర పుస్తకాలు బహుకరించడ మైనది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఝాన్సీ లక్ష్మీబాయి, ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది. భారతదేశం జోన్ ఆఫ్ ఆర్క్ గా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయింది. 1858 జూన్ 17న యుద్ధంలో వీరమరణం పొందింది. నిత్య స్మరణయురాలు. అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. భార్గవి, ఉపన్యాసికులు కె. నాగమణి, బి. ప్రమీల ,ఐ .శశివర్ణం, ఉపన్యాసకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జూలై 9 న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త సమావేశం తీర్మానం

నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి - 8 గంటల పనిని కొనసాగించాలి

కార్మిక చట్టాలు అమలు పరచాలి - ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ వర్తింప చేయాలి




**జూన్ 17 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో ఏఐటియుసి - సిఐటియు - ఐ ఎఫ్ టి యు సంఘాల సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్ చంద్రశేఖర్ రెడ్డి. కే రాధాకృష్ణ సిఐటియు నగర అధ్యక్షులు టి సుబ్రమణ్యం - ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు వెంకటరత్నం గార్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను సెర వేగంగా అమలుపరుస్తున్నారని బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేసే ప్రయత్నం చేస్తున్నారని కార్మిక చట్టాలు అమలు కావడం వల్ల కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారని కార్మిక శాఖ ను నిర్వీర్యం అవుతుందని ఎనిమిది గంటల పని విధానం 12 గంటలు 15 గంటలు పని చేయించుకునే పరిస్థితులు దాపురిస్తాయని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కేంద్ర కార్మిక సంఘాలు ఒక తాటిపైకి వచ్చి దేశంలో బిజెపి అనుబంధ కార్మిక సంఘమైన బిఎంఎస్ మినహా మిగిలిన అన్ని సంఘాలు ఒక్కటే జూలై 9 వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెలో ఈరోజు జరిగిన సమావేశంలో ఈ క్రింది ప్రణాళిక రూపొందించడం జరిగింది అని వారు తెలియజేశారు ఈనెల 20వ తేదీన రాష్ట్ర కూటమి ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ లో ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి పది గంటలు పైగా పని చేయించుకోవచ్చు అని చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అలాగే స్కీం వర్కర్లకు కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ పథకాలు అమలు పరచాలని ఈ ప్రధానమైన డిమాండ్లతో అన్ని మండల కార్యాలయాల వద్ద 20వ తేదీన ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని వాటిని జయప్రదం చేయాలి అని సమావేశం తీర్మానించింది అలాగే 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు అన్ని కార్మిక సంఘాలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు అఖిలపక్ష సమావేశాలు సదస్సులు నిర్వహించి కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయాలని - సిద్ధం చేయాలని తీర్మానించడం జరిగింది ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు సమ్మె నోటీసులు అందజేయాలని 30వ తేదీ నుండి 3:వ తేదీ వరకు విస్తృత ప్రచారాన్ని జనరల్ బాడీ లను నిర్వహించాలని 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు బైక్ ర్యాలీలు ఆటో ర్యాలీలు సభలు సమావేశాలు నిర్వహించి జూలై 9 వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే ప్రజాసంఘాలను కలుపుకొని యావత్తు జిల్లా ప్రజానీకాన్ని రోడ్ల మీదకు తీసుకువచ్చి కార్మిక ప్రజాసంఘాల సత్తాను చాటాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచాలని అందుకు అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ప్రజాసంఘాల సహకారంతో జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం కు కృషి చేయాలని సమావేశం తీర్మానించింది ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి స్వాగతం పలకగా నాయకులు ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎన్ శివ గోవింద స్వామి. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి మాధవ్ బుజ్జి ఐ ఎఫ్ టి యు నాయకులు లోకేష్ అరుణ నగర నాయకులు వెంకటేష్ శ్రీనివాసులు సురేష్ బాబు రామకృష్ణ అల్లాబకస్ వాణి విజయ్ కుమార్ సుజాత రాణి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# సుపరిపాలన సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

మాది పనిచేసే ప్రభుత్వం..

సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేస్తున్నాం..

తల్లికి వందనం పథకాన్ని

చిత్తశుద్ధితో అమలు చేశాం..

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**జూన్ 17 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** సుపరిపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని ఆయన తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్రం ఆర్థిక పరిస్థితి దివాలా తీసినా.., సి.యం.చంద్రబాబు అపార అనుభవం.., పాలనా దక్షతతో తల్లికి వందనం పథకం అమలయ్యిందనీ.., కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని.., ఫలితంగా సర్వత్రా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అందుకనే మాది పనిచేసే ప్రభుత్వమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ఉద్ఘాటించారు. తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.. మంగళవారం ఓ ప్రకటనలో స్పందించారు. వేసవి సెలవులు ముగిసిన తక్షణం. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ..,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చెప్పినట్టుగానే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఓ కుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నారో.. వారందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసి.,జూన్ 12వ తేదీనే.. విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసి, పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ప్రజలకు జవాబు దారిగా పనిచేస్తున్న మా ప్రభుత్వం పనితీరును , చూసి ఓర్వలేని వైకాపా నాయకులు పనికట్టుకొని పనిచేసే ప్రభుత్వం పై బురదజల్లడం సరికాదని హితవు పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి వైపు పయనిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వారు పని చేయడం శుభపరిణామమన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తాము కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టి నవ్యాంధ్ర నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తామన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.

# వైఫల్యాల మయం కూటమి ఏడాది పాలన

చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సాగిస్తున్న కూటమి ఏడాది పాలన వైఫల్యాలు పుట్టగా మారిందని సిపిఎం జిల్లా నేత కందారపు మురళి ఆరోపించారు.




**జూన్ 17, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి కార్పొరేట్లకు సంపాదన పందారం చేస్తూ ప్రజలకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు.కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సిపిఎం ప్రచురించిన బుక్ లెట్ ను సిపిఎం నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నేతలు కందారపు మురళి టి. సుబ్రహ్మణ్యం పట్టణ నేతలు కే. వేణుగోపాల్, మాధవ్, బుజ్జి నరేంద్ర రమేషు జయంతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీతో జతకట్టిన టిడిపి జనసేన నేతలు రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టి అదాని అంబానీలకు ప్రజల సంపదను కొల్లగొట్టి దారా దత్తం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిరోజు వైసిపి, టిడిపిలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం మినహా ప్రజా సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని విస్మరించారని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విభజన చట్టంలో పేర్కొన్నా నిధులు సాధించలేకపోయారని విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వివాదాలకు కేంద్రంగా మార్చేశారని, స్వల్ప కారణాలను చూపి మత ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని అన్నారు. కార్మికులకు పనిగంటలను 10 నుంచి 12 గంటలకు పెంచిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదేనని కార్మికులకు కనీస వేతనాలను గత 15 ఏళ్లుగా పెంచడం లేదని కష్టజీవులకు కొనుగోలు శక్తి లోపించిందని ప్రభుత్వ విధానాలే దీనికి కారణమని ఆరోపించారు. కార్మికుల పని గంటలు పంచడంలో ఉన్న శ్రద్ధ వారి వేతనాలు పెంచడంలో ఎందుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఆదానికి ఆంధ్ర రాష్ట్రాన్ని రాసి ఇవ్వడం మానుకొని ప్రజలు ఎన్నో అంచనాలతో 164 సీట్లు కట్టబెట్టిన వైనాన్ని మరిచిపోకుండా వారి ప్రయోజనాలు కాపాడాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు. పెరిగిన ధరలు తగ్గించాలని రైతాంగాన్ని వ్యవసాయ కూలీలను మహిళలను కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యం, విద్యుత్ రంగాలలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరించిన విధానాలనే చంద్రబాబు నాయుడు అమలు చేయడం సమంజసమా అందుకేనా మిమ్మల్ని ప్రజలు 164 ఎమ్మెల్యేలు ఇచ్చి గెలిపించింది అని తీవ్రస్థాయిలో విమర్శించారు. సిపిఎం ప్రచురించిన కూటమి ఏడాది పాలన పుస్తకాలను విస్తారంగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని ఈ సందర్భంగా కందారపు మురళి తెలిపారు.

## కానరాని ఆర్.అండ్.బి అధికారులు... డిస్టెన్స్ సర్టిఫికెట్ కోసం కార్యాలయం వద్ద విద్యార్థుల పడిగాపులు.





**పాతపట్నం జూన్ 17 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నంలో గత వారం రోజులుగా రోడ్లు భవనాల కార్యాలయం వద్ద పడి గాపులు కాస్తున్న విద్యార్థులు. కనీసం ఫోన్ చేద్దామన్న కార్యాలయం ముందు సంబంధిత అధికారి ఫోన్ నెంబర్ కూడా లేదని, ఇక్కడ అధికారులు ఎవరో కూడా తెలియడం లేదని, కాలేజీ విద్యార్థులకు స్కాలర్షిప్ నిమిత్తం డిస్టెన్స్ సర్టిఫికెట్లు అవసరమై ఉందని, స్కాలర్షిప్ అప్లై చేయుటకు సమయం దగ్గర పడుతున్నా ఆర్. అండ్.బి అధికారులు కార్యాలయంలో ఉండకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని పలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు, పాతపట్నం సెక్షన్ ఇంజనీరు వారు వెంటనే కార్యాలయాన్ని తెరిచి విద్యార్థులకు అవసరమైన డిస్టెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వవలసిందిగా కోరుతున్నారు. కార్యాలయం ముందు పిచ్చి మొక్కలు చూస్తుంటే , కార్యాలయం తెరిచి ఎన్ని రోజులైందో అర్థం కావట్లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

## మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్త జానకి కుటుంబాన్ని ఆదుకుంటాం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

హెూంమంత్రి అనిత హామీ.



**అనంతగిరి జూన్.17 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం.. అనంతగిరి గ్రామానికి చెందిన ఏలు సూరిజానకి తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్త.క్రియాశీలక సభ్యుడు పార్టీ వీరాభిమాని కూడ.అయితేఇటీవల కాలంలో కార్యకర్త జానకి గుండె జబ్బుతో మృతి చెందిన విషయం పార్టీ నాయకులకు .ప్రజలకు తెలిసిన విషయమేజానకి వృత్తరీత్యా కూలిపనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ పార్టీకి పనిచేసేవాడు.మృతుడు జానకికి భార్య లక్ష్మి.కుమార్తె.కుమారుడు ఉన్నారు. అతడు మృతితో కుటుంబం వీధిన పడింది దిక్కు తోచని పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ ఆదుకుంటాదని ఆశతోఅరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్.విజయనగరం జోనల్ ఆర్టీసీ చైర్మన్ దున్నుదొర. గుమ్మ కోట గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నానాజీలను కుటుంబ సభ్యులు ఆశ్రయించగా సోమవారం నాడు ఉమ్మడి విశాఖ జిల్లా టి.డి.పి కార్యకర్తల సమీక్ష సమావేశానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనితను దొర.నానాజీల సమక్షంలో కలిసి న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేయగ వెంటనే ముఖ్యమంత్రి స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రక్కనున్న హెూం మంత్రిని ఆదేశించారని. అధ్యక్షుడు నానాజీ మంగళవారం నాడు ప్రజా జ్యోతిని కలిసి వివరించారు తప్పకుండా జానకి కుటుంబాన్ని ఆదుకుంటామని కుమార్తెకు ఉద్యోగం వచ్చేల చర్యలు తీసుకుంటామని హెూం మంత్రి హామీ ఇచ్చినట్లు నానాజీ తెలిపారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ను కలిసి గిరిజన సమస్యలను వివరించిన అరకు పార్లమెంట్

తెలుగుదేశం పార్టీ నాయకుడువంతలనగేష్.



**అనంతగిరి జూన్. 17 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు తెలుగుదేశం పార్టీపార్లమెంట్ నియోజకవర్గం ట్రెజరర్. యువ నాయకుడు వంతల నగేష్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేషనుఇటీవల కలిసి అరకు పార్లమెంటు పరిధిలో ఉన్న గిరిజన సమస్యలను పరిష్కారం కోరుతూ గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి పెద్దపీట వేయాలని కోరి వివరించడం జరిగిందని.పార్లమెంట్ నాయకుడు వంతల నగేష్ మంగళవారం నాడు ప్రజా జ్యోతి విలేకరినికలిసి తెలిపారు. మంత్రి స్పందిస్తూ రాబోయే రోజుల్లో గిరిజన ప్రాంతంలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ విద్యారంగాన్ని అభివృద్ధి బాటలో నడిపించే విధంగా చర్యలు ఉంటాయని.గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకుడు తెలిపారు.

## పొగరు పాఠశాలలో విద్యా మిత్రా కిట్టపంపిణీ





**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి మండలం పొగరు మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రును మంగళవారం పంపిణీ చేశారు టిడిపి మండల అధ్యక్షుడు టి ముసల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని నాణ్యమైన వాటిని కూటమి ప్రభుత్వం అందిస్తున్నరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ వారు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు

## వెల్దుర్తి గ్రామ పంచాయతీ మంచినీటి సమస్య తీర్చండి

**17-06-2025 (ప్రజాజ్యోతి) పోర్టర్ వెల్దుర్తి మండలం** గామీణ అభివృద్ధి పట్టణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొనదే ల పవన్ కళ్యాణ్ గారికి మా యొక్క నమస్కారములు అయ్యా వెల్దుర్తి మండలం వెల్దుర్తి గ్రామ నివాసి అయిన శ్రీ దాది పోగు రాజేష్ వ్రాసుకున్న విన్నపం ఏమనగా మా కాలనీలో పది రోజులకు ఒకసారి మంచినీటి సమస్య ఏర్పడినది వానలు పుష్కలంగా పడుతున్న వెల్దుర్తి లో ఓన్లీ ఎస్సీ కాలనీ మాత్రమే మంచినీళ్లు కొరత ఏర్పడినది మా కాలనీ ఇరువైపులా ఎస్సీ కాలనీ వైపు బీసీ కాలనీ వైపు పైపులైన్ వాళ్లు ఉన్నవి బీసీ కాలనీ వైపు మంచినీళ్లు వదులుతారు బీసీ కాలనీ వైపు ఉన్న వాళ్లను వాటర్ మేను పూడ్చి వేయడం జరిగింది కాలనీవాసులం పూడ్చివేసిన మట్టిని తీసివేయడం జరిగింది ఎస్సీ కాలనీ మాత్రం నీళ్లు తిప్పరు అవి కాలువలో పారిపోవుచున్న ఈ విషయము వాటర్మెన్ ఫోన్ చేస్తే ఒకరు పై ఒకరు చెప్పుకోవడం జరుగుతుంది నీళ్లు మాత్రం వదలరు ఈ విషయము జిల్లా పంచాయతీ ఆఫీసర్ దృష్టికి డి ఎల్ పి ఓ మేడం గారి దృష్టికి ఈ ఓ ఆర్ డి దృష్టికి పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కాలేదు ఈ విషయంపై మీరైనా అధికారులతో మాట్లాడి మా వెల్దుర్తి ఎస్సీ కాలనీవాసుల సమస్యలు పరిష్కరిస్తారని మేము కోరుకుంటున్నాము మీకు ఈ విషయము రిజిస్టర్ పోస్టు ద్వారా పంంపుచున్నాము

# విద్య హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని ఆర్ టి ఈ చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలని ఆర్డిఓకు వినతి



**గుంతకల్లు జూన్ 17 (ప్రజా జ్యోతి):** విద్య హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న ఎం ఈ ఓ పై చర్యలు తీసుకొని ఆర్ టి ఈ చట్టాన్ని పటిష్టంగా అమలుప రచాలని మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విద్య సమస్యల మీద గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులుకి మెమోరాండం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎంఈఓ పట్టణంలోని ప్రైవేటు స్కూల్ యాజమాన్యంతో కుమ్మక్కై విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఈ )ని నిర్వీర్యం చేయడం జరుగుతున్నదని,విద్యా హక్కు (ఆర్.టి.ఈ) చట్టం ద్వారా అడ్మిషన్ పొంది న విద్యార్థుల ను వారి తల్లిదండ్రులను శ్రీ చైతన్య,భాష్యం ,నారాయణ, రోటరీ స్కూల్,రాఘవ విశ్వ భారతి, పీటర్,కార్పొ రేట్, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు కలిగి స్తూ డబ్బులు ముందే చెల్లించాలని వేధించడం జరుగుతున్న ది.సురేష్ పేర్కొన్నారు.విద్య హక్కు చట్టం (ఆర్ టి ఈ ) కేంద్ర ప్రభుత్వం 2009లో తెచ్చిన ఈ చట్టం ద్వారా ఎస్సీ,ఎస్టీ,ఓ బి సి,మైనార్టీల పేదలకు వారి పిల్లలకు ప్రతి స్కూలులో ఒకటవ తరగతిలో 25% సీట్లను ఉచితంగా కేటాయించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెలుపుతూ జీవోలు ఇస్తున్న అధికారులు, స్కూళ్ల యాజమాన్య ఒత్తుల కు,అవినీతికి లొంగిపోయి ఆర్టీఈ చట్టాన్ని అమలు పరచకుండా ఉండడం జరుగుతున్నది .భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ఆర్టీఈ ద్వారా అడ్మిషన్ పొందిన వారితో ముందే 5000 రూపాయలు కట్టించుకొని రిసిప్టు కూడా ఇవ్వడం లేదు, రోటరీ స్కూల్ సిబ్బంది బిల్డింగ్ ఫీజు, అడ్మిషన్ ఫీజు కట్టాలని ఒత్తిడి చేయడం జరుగుతున్నది.శ్రీ చైతన్య స్కూల్ వారు అడ్మిషన్ పొందిన వారిని ఇప్పటివరకు స్కూల్లో చేర్పించుకోకుండా తర్వాత చూస్తామని తెలుపుతూ నిర్లక్ష్యం చేయడం జరుగుతు న్నది.ఇంకా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వారు ప్రభుత్వంతో మాకు సంబంధం లేదని ముందే స్కూల్ ఫీజులు చెల్లించాలని,తాము చెప్పిన దగ్గరే పుస్తకాలు,స్కూల్ డ్రెస్సు,షూ కొనుగోలు చేయాల ని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం వారితో ఆర్టీఈ చట్టం గురించి తెలుపుతూ నిలదీస్తున్న వారి నుండి ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోతే తల్లిదండ్రులే ఫీజులు చెల్లిస్తా మని వ్రాతపూర్వకంగా లెటర్లను రాయించుకోవడం జరుగుతున్నది. గతంలో అడ్మిషన్లు పొందిన వారిని మీ అడ్మిషన్లు రద్దు అయినాయని తెలుపుతూ రాఘవ స్కూల్ యాజమాన్యం డబ్బులు కట్టించుకోవడం జరిగినది.ఈ విధంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వారు ఆర్టీఈ చట్టాన్ని ఇంత విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తున్న ఎంఈఓ తనకు ఏమి పట్టలేద ని విధంగా వ్యవహరించడం బాధ్యత రాహిత్యమని తెలియజేశారు.వీరి మీద ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధంగా తెలుపుతూ కార్పొరేట్,ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో ఆర్.టి.ఈ చట్టం ద్వారా అడ్మిషన్ పొంది న విద్యార్థుల తల్లిదండ్రులతో ఫీజులను తీసుకోకుండా వారికి ఇబ్బందులు లేకుండా ,ఆర్టీఈ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న కార్పొరేట్,ప్రైవేట్ స్కూళ్ల యాజమా న్యం మీద ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ వారి మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము .లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఆర్డిఓ మాట్లాడుతూ పై సమస్యల మీద ఎంఈఓతో మాట్లాడి పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు జిల్లా,సత్తార్,రామాంజనేయు లు,ఐ ఎఫ్ టి యు నాయకులు రాందాస్,భాష,జానయ్య, పేరెంట్స్ నాగార్జున,మనోహర్, వలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్లు పంపిణీ చేసిన...

ఎంపీపీ సుంకర. వెంకటరెడ్డి..





**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 17** పోలవరం మండలం గూటాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల లో ప్రభుత్వం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్ల ను విద్యార్థులకు అందజేసిన పోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి, టిడిపి నాయకులు పాపోలు. గణపతి రత్తయ్య, చేతులమీదుగా ఈ కిట్లను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పాపోలు. గణపతి రత్తయ్య,జల్లేపల్లి. సూర్యనారాయణ,కోడి. శ్రీనివాస్, తాళ్లపూడి. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొని విద్యార్థులకు కిట్లు అందజేయడం జరిగింది.

# మహిళల రక్షణకు శక్తి యాప్ జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల జూన్ 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర)** మహిళల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్ ప్రతి మహిళ మొబైల్‌లో తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ, మహిళలు ఏదైనా అవాంఛనీయ పరిస్థితులు ఎదురైతే భయపడకుండా శక్తి యాప్ లేదా వాట్సాప్ నెంబరుల ద్వారా సహాయం కోరాలన్నారు. మహిళల భద్రతకు సంబంధించి పోలీస్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు. యాప్‌ను ఉపయోగించడంలో ఎలాంటి సందేహాలున్నా శక్తి బృందాలు సహాయం చేస్తాయన్నారు. శక్తి యాప్‌ను మరింతగా ప్రచారం చేసి గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శక్తి బృందాలు జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.మంగళవారం రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, షాపింగ్ మాల్స్, అంగన్‌వాడీ కేంద్రాల్లో యాప్ వినియోగం, లభ్యమయ్యే సౌకర్యాలపై మహిళలకు వివరించారు. ఆపద సమయంలో యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చని ఎస్పీ తెలిపారు. అలాగే శక్తి వాట్సాప్ నెంబర్ 79934 85111 ద్వారా కాల్ లేదా మెసేజ్ పంపిన వెంటనే పోలీస్ బృందాలు స్పందిస్తాయని చెప్పారు.మహిళలు పోలీస్ సేవలను సులభంగా వినియోగించుకోవడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ వివరించారు.

## కలుషిత ఆహారంతో అస్వస్థత రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా



**కాకినాడ జూన్ 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం దబ్బాది, సార్లంక గ్రామాలకు చెందిన వృద్ధులు, మహిళలు, పిల్లలు కలుషిత ఆహారం తిని వాంతులు, విరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిలో 46 మంది రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ఆసుపత్రికి వెళ్లి రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించిన ఎమ్మెల్యే, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఓ వృద్ధురాలు మృతిచెందిన విషయాన్ని ఆయన ఖచితంచేశారు. సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

# సాక్షి మీడియా తప్పు చేస్తే కప్పిపుచ్చాలనే ధోరణితో జగన్ చూస్తున్నారు

ప్రజలకు జవాబిదారి వ్యవస్థగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.

ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

**పోడూరు / పెనుమంట్ర,జూన్17,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**సాక్షి మీడియాలో అమరావతి రైతులను వేశ్య ల రాజధానిగా మాట్లాడటాన్ని జగన్మోహన్ రెడ్డికి తప్పుగా కనిపించడంలేదని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ విమర్శించారు. తమ సాక్షి మీడియా తప్పు చేస్తే మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పటం పోయి దానిని కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మేము గానీ మా ప్రభుత్వం గానీ తప్పు చేస్తే అది తప్పని చెప్పే ధైర్యం మాకు ఉందని కానీ జగన్మోహన్ రెడ్డికి చెప్పే ధైర్యం లేదని అన్నారు. ఇదే ధోరణి పంపిస్తే సమాజం కలుషితమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం పెనుమంట్ర మండలం జుత్తిగ, వెలగల వారి పాలెం లో పల్లె పల్లెకు మన పితాని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఆయన మాట్లాడారు.ప్రజలకు జవాబిదారి వ్యవస్థ కూటమి ప్రభుత్వం వల్ల సాధ్యమవుతుందని మీరిచ్చిన అధికారంతో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం సంక్షేమం తప్ప అభివృద్ధి నోచుకోలేదని రహదారులు లేకపోయినప్పటికీ ప్రశ్నించే నాయకులు ఏమయ్యారని విమర్శించారు. అధికారం లోకి ఏడాది కాలంలోనే రహదారుల గుంతలు కూర్చొని కొత్త రహదారులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. గత పాలకులు గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య ఉంటే ట్రాన్స్ఫార్మర్లు కూడా ఏర్పాటు చేయలేని అసమర్థులని అన్నారు. రెండు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేసామని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం కుల మత పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. జనసేన టిడిపి బిజెపి నాయకులు చిన్న చిన్న మనస్పర్ధలు ఉంటే పక్కన పెట్టి ప్రజల కోసం పార్టీ కోసం ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన అన్నారు.



కూటమి పార్టీల నాయకులు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి విజయకేతనం ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి,సర్పంచ్ వెలగల సుగుణమ్మ, ఎంపీటీసీ మాంద్రు కుమారి, బిజెపి నాయకులు కృష్ణారెడ్డి, కడలి ఏడుకొండలు, గూడూరు మురళి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, జుత్తిగ లక్ష్మణ్, తాసిల్దార్ వై రవికుమార్ ఎంపీడీవో ఎమ్మెస్ ప్రభాకర్ రావు వివిధ శాఖ అధికారులు జనసేన బిజెపి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో జగన్‌ను కలిసిన మురళీ కృష్ణం రాజు



**కాకినాడ జూన్ 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణం రాజు పలు అంశాలపై జగన్ తో చర్చించారు. పార్టీ బలోపేతం, నియోజకవర్గ అభివృద్ధిపై కీలకంగా మాట్లాడినట్లు సమాచారం

# కుప్పడం చీరలకు జాతీయ పతకం

ఒడిఒపి కింద చీరాలకు కేంద్ర గౌరవం

బాపట్ల చీరాల చేనేతకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ





**బాపట్ల జూన్ 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లా చీరాలలో తయారవుతున్న సంప్రదాయ చేనేత వస్త్రమైన కుప్పడం చీరలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి) కింద జాతీయ అవార్డు లభించింది. దీనిని బాపట్ల జిల్లాకి గర్వకారణంగా అభివర్ణించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళికి మరియు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకి శుభాకాంక్షలు తెలిపారు. జులై 14న ఢిల్లీలోని ప్రగతి మైదానంలో జరగనున్న అవార్డు ప్రదానోత్సవంలో కలెక్టర్ జాతీయ అవార్డును అందుకోనున్నారు. కుప్పడం చీరల ఉత్పత్తులు, మార్కెట్ స్థితిగతులు, నేతన్నల జీవన విధానం మొదలైన అంశాలపై ఈ ఏడాది ప్రారంభంలో వచ్చిన కేంద్ర బృందానికి కలెక్టర్ సమగ్ర నివేదిక అనంతరం కేంద్రం ఈ గుర్తింపు ప్రకటించింది .సాంప్రదాయ మగ్గాలపై నేసిన కుప్పడం చీరలకు ఈ అవార్డు ద్వారా మరింత మార్కెట్ ప్రాధాన్యం లభించనుందని, నేతన్నలకి నూతన ఆశలు చిగురించనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో మహాత్మాగాంధీ స్వదేశీ ఉద్యమానికి చీరాల నేతన్నలు ఇచ్చిన తోడ్పాటు మరోసారి గుర్తుకు వస్తోందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గుర్తు చేశారు

# పన్ను ఎగవేతదారులపై అధికారుల సీరియస్ దృష్టి

**జిల్లా వాణిజ్య పన్నుల వసూళ్లపై కలెక్టర్ సమీక్ష**
**జీఎస్టీ ఎగవేత నిరోధానికి ప్రత్యేక కమిటీలు**






**బాపట్ల జూన్ 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వాణిజ్య పన్నులు ఎగవేతదారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు ప్రణాళికాత్మకంగా ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరం 95.14 కోట్లు వసూలైనప్పటికీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్ను వసూళ్లు గణనీయంగా తగ్గినట్టు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా కాటన్ మిల్లులు, గ్రానైట్, ఆయిల్ మిల్లులు, ఆక్వా పరిశ్రమల నుంచి అధిక వాణిజ్య పన్ను లభించాల్సిన అవసరం ఉందన్నారు. 50 లక్షల టర్నోవర్ దాటిన ప్రతి సంస్థ జీఎస్టీ చెల్లించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. విద్యా సంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులు, గ్రామపంచాయతీలు, జిల్లా పరిషత్‌లు జీఎస్టీ చెల్లించినపుడే పునరుద్ధరణలు చేయాలన్న సూచనలు చేశారు. అభివృద్ధి పనుల్లో గుత్తేదారులు బిల్లులు చేసినపుడే పన్ను వసూలు చేయాలని చెప్పారు గ్రానైట్ క్వారీలు, రవాణాలో బోగస్ రిజిస్ట్రేషన్‌లు వల్ల ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పన్నుల ఎగవేత అరికట్టేందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేశారు. కీలక సూచనలు: కరెంట్ అకౌంట్ల వివరాలు వాణిజ్య శాఖకు అందజేయాలి భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన సమాచారం స్టాంప్స్ శాఖ నుండి పొందాలి తీరప్రాంతాల్లోని రిసార్ట్స్, పర్యాటక సంస్థల లావాదేవీలపై పర్యవేక్షణ పెంచాలి జీఎస్టీ ఎగవేత ధృవీకరణ అయితే గుత్తేదారులను బ్లాక్‌లిస్ట్ చేయాలి ఈ సమీక్ష సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ బి. గీతామాధురి, జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్, వాణిజ్య శాఖ అధికారిణి ఆర్. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక శాఖ ఆధునీకరణకు నిధులు మంజూరు



**కంచికచర్ల, జూన్ 17 (ప్రజాజ్యోతి)** కంచికచర్ల పట్టణంలోని అగ్నిమాపక కేంద్రాన్ని రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్ మంగళవారం సందర్శించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హెూం మంత్రి అనిత ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులు అగ్నిమాపక శాఖ ఆధునీకరణ కోసం కేటాయించడం జరిగిందని తెలిపారు. అందులో మొదటి విడుదల 75 కోట్లు మంజూరు చేయటం జరిగిందని ఈ నిధులు అగ్నిమాపక శాఖ ఆధునీకరణ కోసం, కొత్త స్టేషన్ల నిర్మాణం, కొత్త వాహనాలు, ముఖ్యమైన సామాగ్రి కొనుగోలు చేసి ప్రజలకు మరింత సేవ చేసేందుకు శాఖ డీజీ మద్ది రెడ్డి ప్రతాప్ ఐఏఎస్ మంచి ప్రణాళికతో ప్రజలకు మరింత సేవలందించేందుకు నిమగ్నమయ్యారని తెలిపారు. అలాగే సిబ్బంది సమస్యలను కూడా వారి దృష్టికి తీసుకువెళ్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల అగ్నిమాపక అధికారి ఏ శివారెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, జిల్లా అధ్యక్షులు రెట్ల నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ జి రాజశేఖర్, హెూంగార్డు అసిస్టెంట్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కలిసిన వైసిపి నేతలు





**ప్రజా జ్యోతి తుగ్గలి** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ను మంగళవారం రాత్రి విజయవాడలో తుగ్గలి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రగుడి రామచంద్రారెడ్డి, వైసీపీ నాయకులు రాతన మోహన్ రెడ్డి ,తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి, నరేష్ రెడ్డి లు కలిశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి తమకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అక్రమ కేసులు తదితర వాటిపై పోరాటాలు చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, సిద్ధంగా ఉండాలని, అందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటానని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. అలాగే తాము కూడా కూటం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలియజేసినట్లు తెలిపారు.

# వికసిత భారత్ లక్ష్యంగా బీజేపీ ప్రతిజ్ఞ సభ



**బాపట్ల జూన్ 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ కేంద్ర ఆహ్వానంతో బాపట్లలో వికసిత భారత్ 2047 ప్రతిజ్ఞ సభ నిర్వహించారు. ఈ సభకు పట్టణ బీజేపీ అధ్యక్షుడు బ్రహ్మాండం బాల నారాయణ నేతృత్వం వహించారు. దేశం పేదల సంక్షేమం, సేవ, సుపరిపాలన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. జిల్లా మాజీ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సభలో వికసిత భారత్ 2047 ప్రతిజ్ఞ పత్రాలు పంపిణీ చేసి, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 11 ఏళ్ల మోదీ పాలనను ప్రతిబింబించే కరపత్రాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బంగారు బాబు మాట్లాడుతూ, రాబోయే అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. యోగా మాధ్యమంగా భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మోదీ ఘనతను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మణి యాదవ్, అద్దంకి భవానీ శంకర్, కొండారెడ్డి అనీల్, విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు, మామిడి రమేష్ కుమార్, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, శ్రీనివాసులు, బాబూ నాగేంద్ర, పేరిరెడ్డి, కొట్ర రామకృష్ణ, కరిముల్లా, తిలక్, శ్రీహరి, నరేష్, పి.శ్రీనివాసరాజు, రజినీ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార శుద్ధి వ్యాపారంలో నూతన అవకాశాలు

కలెక్టర్ వెంకట మురళి





**బాపట్ల జూన్ 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి జీవనోపాధి పీఎంఫమ్ పథకాన్ని ఉపయోగించి యువత ఉద్యోగదారులుగా కాకుండా ఉద్యోగదాతలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆకాంక్షించారు. మంగళవారం వేటపాలెం మండలంలోని పలుచోట్ల ఉన్న లబ్ధిదారుల యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు.శ్రీ సాయి తేజ వేరుశనగ శుద్ధి యూనిట్, బాల ఆగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లను పరిశీలించిన కలెక్టర్,10 లక్షల రుణంతో ఏర్పాటు చేసిన యూనిట్లకు 35 శాతం సబ్సిడీ అందుతోందని, దీని వల్ల స్థానికంగా ఉపాధి కల్పన జరుగుతోందని తెలిపారు. విద్యుత్ సమస్యల వల్ల నిలిచిన యూనిట్‌కు త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఆహార శుద్ధి రంగానికి ఆధునిక సాంకేతికతను జోడించి, ఈ పథకాన్ని మరింత విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు పీఎంఫమ్.ఏపీ. ఓ ఆర్ జి. వెబ్‌సైట్‌లో లేదా రిసోర్స్ పర్సన్ ఎం. శ్రావణి (ఫోన్:9381155919)ను సంప్రదించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఖలీం, పిడిడి శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారి చంద్రశేఖర్, తహసీల్దార్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల మండల తాహశీల్దార్ కె.నాగమణి ని కలిసిన మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్లనాగయ్య



**బేతంచెర్ల: జూన్ 17(ప్రజా జ్యోతి)** డోన్ మండలం నుండి బేతంచెర్ల మండలానికి బదిలీపై వచ్చిన తహసిల్దార్ కె. నాగమణిని బేతంచర్ల మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అమెకు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం అయినందున పాఠశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సకాలంలో సర్టిఫికెట్లు జారీ చేయాలని అన్నారు. అలాగే సాగులో ఉన్న భూములు , ప్రభుత్వ భూములు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్క రైతు సమస్యను పరిష్కరించాలని ఆమెను కోరారు ఈ కార్యక్రమంలో ఉన్నం చంద్రశేఖర్ , టి.విజయ్ , ముద్దవరం రాధాకృష్ణ , రామచంద్రుడు , మీసేవ తిరుమలేష్ , రేపల్లె వీరన్న , తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లలిత కుమారి ఆత్మీయంగా కలిసిన వ్యాయామ ఉపాధ్యాయులు



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ఎల్ కోట మండలం వ్యాయామ ఉపాధ్యాయులు మంగళవారం ఉదయం శృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయులు వెన్నుముక లాంటి వాళ్ళు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాలను ముందుకు తీసుకువెళ్లాలని, ఎల్ కోట మండలాన్ని అలాగే శృంగవరపుకోట నియోజకవర్గాన్ని ఒక క్రీడా హబ్ గా తయారు చేసే బాధ్యత మీపై ఉందని క్రీడలపరంగా మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ముందు ఉంటానన్నారు.అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్ట త్మకంగా తీసుకున్న యోగాంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అభిలషించారు.ఈ కార్యక్రమంలో గాడి రవికుమార్ గంగుబూడి, వెంకటరమణ కొట్యాడ, వెంకట్రావు ఎల్ కోట, డాక్టర్ పొట్నూరు శ్రీరాములు చందులూరు, అప్పలకొండ ఏల్ కోట కేజీబీవీ వ్యాయామా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి శ్రేణులు




**తాళ్లపూడి, జూన్17, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్. లక్ష్మి లావణ్య ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ ఈ సందర్భంగా మండలంలోని పలు అంశాలపై తాసిల్దార్ తో చర్చించారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గోకవరపు జితేందర్ రవి , వెలుగబంటి బాలకృష్ణ , బట్టు రమేష్ , మల్లిపూడి రాజేష్ పాల్గొన్నారు


# తల్లికి వందనం పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు

**ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్**




**కంచికచర్ల, జూన్ 17 (ప్రజాజ్యోతి)** కంచికచర్ల మండల పరిధిలోని జూనియర్ కాలేజీ దగ్గర ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసనకు దిగి ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా తల్లికి వందనం పథకం పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు అని ప్రశ్నించారు.ప్రస్తుతం ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కుటుంబంలో ఒకటి నుంచి 12 వరకు తరగతి చదువుతున్న ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అధికారంలోకి వచ్చిన వెంటనే మాట తప్పడం సిగ్గుచేటని అదేవిధంగా 2024-25 సంవత్సరం సంబంధించి తల్లి వందనం పథకం బురుడి కొట్టించి తల్లిదండ్రులు మోసం చేశారని.ప్రస్తుతం 2025 -26 సంవత్సరం సంబంధించి 15 వేల ఇస్తామని తల్లుల అకౌంట్ లోకి 13 వేల రూపాయలు జమ చేసి 2 వేల రూపాయలు స్కూలు కాలేజీల అభివృద్ధి పనుల కోసం మినహాయింపు ఇస్తున్నారు.కలెక్టర్ ఆధ్వర్యంలో ఖాతాలో వేస్తామని ప్రభుత్వం ప్రకటించడం చూస్తుంటే వారే ఇచ్చి వారే లాక్కుంటే ఇవ్వడం దండగని అన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ బడులలో చదువుతున్న విద్యార్థుల వద్ద వసూలు చేసే డబ్బును ఆ విద్యా సంస్థల అభివృద్ధి ఉపయోగిస్తుందా అంటే ప్రైవేట్,కార్పొరేట్ బడులను అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వాన్నిగా అని ఎద్దేవా చేశారు.దానితోపాటు అనేక అసంబద్ధ నిబంధనలు పేరుతో విద్యార్థుల సంఖ్యను కుదింపు చేయడానికి ఖండిస్తున్నామని వారు తెలిపారు.కరెంటు 300 యూనిట్లు వినియోగిస్తే అర్హులు కారు అనే నిబంధనలను గతంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు వ్యతిరేకించాలని మరి ఇప్పుడు అతను అధికారంలోకి వచ్చిన వెంటనే అతనే మరలా అదే నిబంధనలను కొనసాగిస్తున్నారు. దానితోపాటు ఫోర్ వీలర్ వెహికల్ నిబంధనలను తీసివేయాలని వారు డిమాండ్ చేశారు.ఒక కుటుంబంలో పాఠశాల డిగ్రీ చదివే విద్యార్థులు ఉంటే ఒకరికి మాత్రమే ఏదైనా పథకం వర్తిస్తుందని ఇంట్లో ఎంత మంది ఉంటే ఎంతమందికి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు ఫీజు రియంబర్స్మెంట్ కి లింకు పెట్టడం సరికాదని అన్నారు.ఏదైతే ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీకి అనుగుణంగా 15వేల రూపాయలు చొప్పున ఇవ్వాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.అలాగే జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ ఖజు,తులసి,వరలక్ష్మి,దీపిక,నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటిలో ఎంతమంది బడికి పోయే పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ఇచ్చినందుకు వైకాపాకు కడుపులో మంట



**గుంతకల్లు జూన్ 17 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వానికి సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.మంగళవారం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది బడికి పోయే పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయలు తల్లికి వందనం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో అమలు చేయడం జరిగిందని,తల్లికి వందనం పథకం అందరికీ ఇచ్చి, గ్రాండ్ సక్సెస్ కావడంతో వైసిపి వాళ్లకు కడుపులో మంట పడినట్టు ఉందని,కూటమి సంవత్సర పాలనలో సూపర్ సిక్స్ పథకాలలో నాలుగు పథకాలు ఇప్పటికే అమలు చేశామని, మరో రెండు పథకాలు అతి త్వరలో అమలు చేయడానికి కట్టుబడి ఉందని,వెయ్యి రూపాయలు పెంచడానికి వైసీపీ ప్రభుత్వానికి ఐదు సంవత్సరాలు పట్టింది. 200 రూపాయలు ఉన్న పింఛను రెండు వేలుకు పెంచింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని 3 వేల రూపాయలను 4వేల రూపాయలు చేసింది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వృద్ధులకు రూ: 4000,మంచానికి పరిమితమైన వారికి రూ: 15000, వికలాంగులకు రూ: 6000 అందిస్తున్నాం.కూటమి ప్రభుత్వంలో వృద్ధులు, వికలాంగులు కుటుంబాలకు భారం కాకూడదని పింఛను పెంచిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని,సకాలంలో రైతులకు విత్తనాలు,ఎరువు లు పంపిణీ చేస్తున్నాం.అలాగే ఈనెల 20వ తేదీన రైతుల ఖాతాలలో రైతు భరోసా మొదటి విడత 7వేల రూపాయలు జమ చేస్తున్నామని,మన దేశంలోనే ఏ రాష్ట్రంలోని జరగనంత సంక్షేమం ఒక మన రాష్ట్రంలో నే సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది.తల్లి కడుపులో ఉన్న బిడ్డ నుంచి పండు ముసలి వారు వరకు ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబంలో సంక్షేమం అందుతుందని అన్నారు.ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సూపర్ సెక్స్ పథకాలను అమలు చేసేదాకా పోరాడుతాం

**వెల్దుర్తి మండలం( ప్రజా జ్యోతి రిపోర్టర్ )** 17-06 2025 కూటమి ప్రభుత్వం సూపర్ సెక్స్ పథకాలు అమలు చేసేదాకా పోరాటం చేస్తామని కర్నూల్ జిల్లా వైకాపా నాయకులు దేశాయి సమీర్ కుమార్ రెడ్డి వెల్దుర్తి మండల మండ ఆ వైకాపా కన్వీనర్ బొమ్మన రవి రెడ్డి అన్నారు వైకాపా పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు మండల వైకాపా నాయకులు కార్యకర్తలు కలిసి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మోసాలు అరాచకాలు ప్రచురిస్తూ బుక్ లెట్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ఏడ చంద్రబాబు గారి ఏడాది పాలనలో అంతా మోసాలు అరాచకాలే చేస్తూ కనిపిస్తున్నాయని మాట్లాడినారు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వేసినారు హామీలు అమలు చేసేంతవరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నిద్ర పట్టనివ్వకుండా చేస్తాం తల్లికి వందనం అందరికీ చెప్పి తప్పులుతడకాల జాబితాలో కోతలు విధించాడు ఎక్కువ భూములు ఉన్నట్లు భూములను చూపించి కోతలు విధించాడు నాటి వైకాపా ప్రభుత్వంలో ఎలాంటి పార్టీలు కులమతాలు చూడకుండా జగనన్న అన్ని వర్గాల వారికి నెలనెలకు ప్రతినెలకు సమృద్ధిగా సంక్షేమ పథకాలు అందించాడు జగనన్నపాలనాలో అనేక మేలు చేసినాడు నేడు ఈ పాలనలో అక్రమ కేసులు వేధింపులు దాడులు దౌర్జన్యాలు ఎక్కువగా పాలన జరుగుతుంది ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా వైకాపా నాయకులు దేశాయి సమీర్ కుమార్ రెడ్డి మండల వైకాపా నాయకుడు కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి మండల జెడ్పిటిసి దాదిపోగు సుంకన్న సర్పంచు ముత్యాల శైలజ దేవరాజ్ వైకాపా నాయకులు సూదపల్లి శరబా రెడ్డి కొత్తూరు వెంకటేశ్వర రెడ్డి రాధాకృష్ణారెడ్డి కృష్ణారెడ్డి బుక్కాపురం శంకర్ రెడ్డి పరమేశ్వర రెడ్డి శ్రీరామ్ రెడ్డి గుంటుపల్లి జనార్దన్ రెడ్డి సూదపల్లి వెంకటేశ్వర రెడ్డి శ్రీనివాసులు. సుంకి రెడ్డి కమలాకర్. జి ఎస్ అరీఫ్ మల్లికార్జున.చక్రపాణి రెడ్డి




ఎంపీటీసీ రాజు. విక్రమసింహారెడ్డి కృష్ణాపురం ఎల్ల స్వామి బి.టి. నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గుంతకల్లు రైల్వే స్టేషన్లో సెల్ ఫోన్ ల దొంగ అరెస్ట్



**గుంతకల్లు జూన్ 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రైల్వే ఎస్పీ రాహుల్ మీనా మరియు గుంతకల్లు డి.ఎస్.ఆర్.పి ఉత్తర్వుల మేరకు మంగళవా రం గుంతకల్లు రైల్వే స్టేషన్ మరియు ప్లాట్ ఫామ్ లలో నిల్చున్న రైళ్లలో ఆకస్మిక తనిఖీలలో భాగంగా కర్నూలు ఐఆర్పి,గుంతకల్లు ఐఆర్పి మరియు ఆదోని ఆర్ పి ఎస్, గుంతకల్లు రైల్వే పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రశాంతి ఎక్స్ప్రెస్ నందు చెక్ చేస్తుండగా అందులో శుభాంకర్,తండ్రి. దేభానంద పాత్ర వయసు 22 సంవత్సరాలు అనే వ్యక్తి ఒడిస్సా రాష్ట్రంలోని కలియహట గ్రామం కిందూజర్ జిల్లా చెందిన శుభాకర్ యొక్క బ్యాగ్ చెక్ చేయగా అందులో సుమారు 19 మొబైల్ ఫోన్స్ ఉన్నవి వాటిని పరిశీలించగా అవి 1). మొబైల్ ఫోన్స్ 06, 2). %ఐ్రూాా% మొబైల్ ఫోన్స్ 06, 3). మొబైల్ ఫోన్స్04, 4). మొబైల్ ఫోన్ 01, 5). మొబైల్ ఫోన్ 01 6).01మొబైల్ ఫోన్ ఉన్నవి, సదరు వ్యక్తిని విచారించగా, అతను లేబుల్ ఫ్యాక్టరీ నందు సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తు అందులో పని చేసే ఎంప్లాయిస్ యొక్క ఫోన్లు డిపాజిట్ చేసిన తరువాత వాటిని తీసుకొని పారిపోయి వచ్చాను అని తెలిపినాడు. అంతట అతనిపై కర్ణాటక రాష్ట్రం టవరకేరే పోలీస్ స్టేషన్ నందు పై వ్యక్తి పై కేసు రిజిస్టర్ అయి ఉన్నదిగా గుర్తించి. టవరకేరే పోలీస్,బెంగళూరు, కర్ణాటక రాష్ట్రం వారిని పిలిపించి అతను దొంగలించిన మొబైల్ ఫోన్లను మరియు ఆ వ్యక్తిని అప్పగించడం జరిగినదని జిఆర్పిఎస్ఐ మహేంద్ర తెలిపారు.

## హౌసింగ్ ఇంచార్జ్ ఏ. ఈ. గా దాదా సాహెబ్



**తాళ్లపూడి, జూన్ 17, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలం గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి ఏ.ఈ. గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె దాదా సాహెబ్. పెద్దేవం సచివాలయం వన్ లో ఇంజినీరింగ్ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న దాదా బాధ్యతలు స్వీకరించడంతో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ జొన్నకూటి సుధాకర్ మరియు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు

## పేద వర్గాలను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం

**రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి**

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**





**నందిగామ, జూన్ 17 (ప్రజాజ్యోతి)** రాజకీయాలకు అతీ తంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తమదని స్థానిక ఎమ్మెల్యే, ఏపీ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో మంగళవారం నందిగామ నియోజకవర్గంలోని 23 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.15 లక్షల 23 వేల 007 రూపాయల చెక్కులను ఎమ్మె ల్యే అందజేశారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.వైద్య పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకొనే వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. పార్టీలకతీతంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమములో మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణ కుమారి, లబ్ధిదారులు ,కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలకు వెన్నుపోటు



**17-06-2025 ( ప్రజా జ్యోతి రిపోర్టర్ )** కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండల పరిధిలో సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడంలో చంద్రబాబు ఘోరంగా విఫలం అయ్యారని, వెన్నుపోటు పొడిచారని కృష్ణగిరి మండల అధ్యక్షులు డాక్టర్ కంగాటి వెంకటరామి రెడ్డి గారు అన్నారు. క్రిష్ణగిరి మండలంలో వెన్నుపోటు రాజకీయాలపై పుస్తకాన్ని మండలంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అరుదైన భారీ పుట్టగొడుగు ...



**ప్రజాజ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలిలో రాంబాబు కు వ్యవసాయ పొలంలో 3 కిలోలు బరువున్న పుట్టగొడుగు లభించింది.సహజసిద్ధంగా భూమిలో నుంచి ఈ పుట్ట గొడుకు బయటకు వచ్చింది. ఇంత పెద్ద పుట్టుగొడుగును తానెప్పుడూ చూడలేదని రాంబాబు చెప్పాడు.పుట్టగొడుగుని చూసిన స్థానికులు ఆశ్చర్యపోయారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com